గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 136, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 21- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మోదీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపారని చెబుతారు...



- కానీ పేపర్ లీకేజీని ఆపలేకపోతున్నారు
- విద్యాసంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని బీజేపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న రాహుల్
- విద్యాసంస్థలను బీజేపీ మాతృసంస్థ తన గుప్పెట్లో పెట్టుకుందని ఆరోపణ
- నీట్ పరీక్షను రద్దు చేయాలి

## నిర్మల సీతారామన్ రికార్డ్



### తగ్గనున్న ట్యాక్స్!..
### మోదీ 3.0 బడ్జెట్ ప్లాన్ ఇదేనా?

ఢిల్లీ: ఇటీవల కేంద్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం 2024-25 బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇప్పుడు ప్రజలందరి దృష్టి త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ మీదనే ఉన్నాయి. గతంలో ఎన్నికల దగ్గరపడుతున్న వేళ పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదు. కాబట్టి త్వరలో మిగతా..2లో

## అగ్నిగుండంలా ఢిల్లీ.. వడగాడ్పులకు తొమ్మిది రోజుల్లో



### 192 మంది నిరాశ్రయులు మృత్యువాత

ఢిల్లీ: ఉత్తర భారత దేశం అగ్నిగుండంలా మారింది. దేశరాజధాని ఢిల్లీ సహా పంజాబ్, హరియాణా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భానుడు విశ్వరూపం చూపిస్తున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయి. మిగతా..2లో

# త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

- వ్యవసాయానికి రూ.1.34 లక్షల కోట్లు
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నిర్ణయం
- 2024-25 రాష్ట్ర స్థాయి రుణ ప్రణాళిక ఖరారు
- మొత్తం రూ.6.33 లక్షల కోట్ల రుణాలు
- ప్రాధాన్య రంగాలకు అడ్వాన్సులు రూ.2,80,550 కోట్లు..
- రుణ ప్రణాళిక ఆవిష్కరించిన భట్టి విక్రమార్క, తుమ్మల
- బ్యాంకర్లకు మానవీయ కోణం ఉండాలన్న డిప్యూటీ సీఎం




హైదరాబాద్: ఈ ఏడాది వ్యవసాయ రంగానికి రూ.1.34 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) నిర్ణయించింది. 2024-25 రాష్ట్ర స్థాయి రుణ ప్రణాళికను రూ.6.33 లక్షల కోట్లుగా ఖరారు చేసింది. ఇది గత ఏడాది కంటే 161 శాతం అధికం కావడం గమనార్హం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు బుధవారం ఈ రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎస్ఎల్‌బీసీ సమావేశంలో భట్టి మాట్లాడారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలని సూచించారు. బ్యాంకర్లకు పాజిటివ్ ధృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతాయని పేర్కొన్నారు.

త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందని భట్టి చెప్పారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన చెల్లింపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదని హామీ ఇచ్చారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు.

## 16 ఎంపీ సీట్లు గెలిచిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపగలిగింది



- బీఆర్ఎస్ 16 ఎంపీ సీట్లు గెలిచి ఏం చేస్తుందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు
- బీఆర్ఎస్ అత్యధిక సీట్లు గెలిస్తే కేంద్రంలో నిర్ణయాత్మక స్థానంలో ఉండేదని వెల్లడి
- బొగ్గు గనులను వేలం లేకుండా కేటాయించాలని డిమాండ్

## లిక్కర్ స్కాం

### కేజ్రీవాల్ బెయిల్‌పై తీర్పు రిజర్వ్



ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు రిజర్వ్ చేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ పాలసీలో మనీలాండరింగ్ కేసులో బెయిల్ కోరుతూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు.కాగా, కేజ్రీవాల్ పిటిషన్‌పై (గురువారం) రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈడీ వాదనలు వినిపిస్తూ లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ పాత్ర ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయని, ఈ కేసు దర్యాప్తునకు ఆయన సహకరించడంలేదని తెలిపింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వొదని కోర్టును కోరింది. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ లంచంగా

## '3 ముక్కలాట ఆడారు'



- 'ఏపీ అంటే అమరావతి పోలవరం'
- ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం చూశాం
- ఎవరూ ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతోనే అమరావతిలో రాజధాని నిర్మాణం చేపట్టాం
- రాజకీయాలకు పనికిరాని, అర్హత లేని వ్యక్తి సీఎం అయితే ఎలా ఉంటుందో గత ఐదేళ్లలో ప్రత్యక్షంగా చూశాం

# శకుని పాచికల మాదిరి ఎన్నికల ఫలితాలు వచ్చాయి

- న్యాయంగా, ధర్మంగా చూస్తే మనం ఓడిపోలేదు
- వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన జగన్
- నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం
- ఎంతో మంచి చేసినా ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురిచేశాయి



అమరావతి:వైసీపీ అధినేత జగన్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనేక పథకాలు ఇచ్చాం, ఇంటింటికీ సంక్షేమాన్ని అందించాం... అయినా ఓడిపోయాం... ప్రజలకు వివిధ రకాల లబ్ధి చేకూర్చిన తర్వాత వచ్చిన ఫలితాలు ఆశ్చర్యానికి గురిచేశాయి... ఈ ఫలితాలు శకుని మాయా పాచికలను గుర్తుకు తెచ్చాయి.... ఈ ఎన్నికల ఫలితాలు శకుని మాయా పాచికల మాదిరిగా ఉన్నాయి.. కానీ ఆధారాలు లేకుండా ఏం మాట్లాడగలం? అని జగన్ విచారం వ్యక్తం చేశారు.

## బొగ్గు గనుల వేలం ప్రకటనను వెంటనే ఆపేయాలి: భట్టి



- బొగ్గు గనుల ప్రైవేట్ పరంపై బీజేపీ బిల్ పెడితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటేసి మద్దతు ఇచ్చింది
- బిల్‌కు ఆమోదం చెప్పిన బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తోంది
- తమ అనుచర కాంట్రాక్టర్ల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం

## మళ్లీ విధుల్లోకి.. సీఎం చంద్రబాబుకు వాలంటీర్లు వినతి




- రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకోం
- ప్రస్తుతం ఉన్న వారితోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తాం
- రాజీనామా చేయొద్దని తాను దండం పెట్టి చెప్పానని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు

# అసెంబ్లీ బహిష్కరణా

# పోరాటమా ?


- జగన్ ఓటు ఎటు వైపు ?
- గట్టి వాయిస్ ఉన్నవారు లేరు !
- గత ప్రభుత్వ తప్పులు, స్కాములు బయటపెట్టే అవకాశం
- అసెంబ్లీ బహిష్కరణే సమస్యకు పరిష్కారమా ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమవేశాలపై జగన్ వ్యూహంపై వైఎస్ఆర్‌సీపీలో ఇంకా క్లారిటీ రాలేదు. జగన్ అసెంబ్లీకి వెళ్తారా లేదా అన్నదానిపైనా స్పష్టత లేదు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు రంగం వివరాలు 2లో.. సిద్ధమవుతోంది. అటూ ఇటూ మార్చినా చివరికి 21, 22 తేదీల్లో సభను సమావేశపరాచలని డిసైడయ్యారు. ఈ రెండు రోజుల్లో సభ్యుల ప్రమాణ స్వీకారం జరగనుంది..ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధమవుతోంది. అటూ ఇటూ మార్చినా చివరికి 21, 22 తేదీల్లో సభను సమావేశపరాచలని డిసైడయ్యారు. ఈ రెండు రోజుల్లో సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేస్తారు. తర్వాత వాయిదా వేస్తారా కొనసాగిస్తారా అన్నది అప్పుడే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అయితే గత ప్రభుత్వ విధ్వంసం మొత్తాన్ని

## సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన ఖరారు

### ఎన్నికల్లో గెలిచాక తొలిసారి కుప్పం వెళుతున్న చంద్రబాబు
### ఈ నెల 25, 26 తేదీల్లో పర్యటన



అమరావతి: సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన ఖరారైంది. ఈ నెల 25, 26 తేదీల్లో చంద్రబాబు రెండ్రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆయన కుప్పంలో పర్యటించనుండడం ఇదే ప్రథమం. తన పర్యటనలో భాగంగా, నియోజకవర్గంలోని నేతలు, కార్యకర్తలను కలవనున్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో పర్యటించి టీడీపీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించనున్నారు. తనపై నమ్మకం ఉంచి మరొకసారి గెలిపించిన ప్రజలకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలపనున్నారు. చంద్రబాబు కుప్పం నియోజకవర్గం నుంచి వరుసగా 8వ సారి విజయం సాధించారు. నాడు చంద్రగిరిలో ఓటమి తర్వాత కుప్పం నియోజకవర్గానికి మారిన చంద్రబాబు 1989 నుంచి ఇక్కడ ఎదురులేని ప్రస్థానం కొనసాగిస్తున్నారు.

# మోదీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపారని చెబుతారు...

ఢిల్లీ: రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రధాని మోదీ ఆపారని చెబుతుంటారని... కానీ పేపర్ లీకేజీని మాత్రం ఆపలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. విద్యాసంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని బీజేపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ... పరీక్షల లీకేజీని కేంద్ర ప్రభుత్వం ఆపలేకపోతోందన్నారు. విద్యాసంస్థలను బీజేపీ మాతృసంస్థ తన గుప్పెట్లో పెట్టుకుందని ఆరోపించారు. ఇప్పటికే ఒక పరీక్షను క్యాన్సిల్ చేశారని... ఇక నీట్ పరీక్షపై ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియడం లేదన్నారు. ప్రభుత్వం తీరుతో విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగా తయారయిందని మండిపడ్డారు. పరీక్షల నిర్వహణలో వ్యవస్థాపరమైన లోపాలు కనిపిస్తున్నాయన్నారు. చేయని తప్పులకు విద్యార్థులను శిక్షించినట్లవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలను కబ్జా చేయడం జాతి విద్రోహ చర్యే అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో దేశంలో స్వతంత్ర విద్యా వ్యవస్థ అనేది లేకుండా పోయిందని విమర్శించారు. ఒక్కో పరీక్షకు ఒక్కో నిబంధన సరికాదన్నారు. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. లీకేజీ వ్యవహారంలో విద్యార్థులు రోడ్ల పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారన్నారు.

# లిక్కర్ స్కాం కేజ్రీవాల్ బెయిల్‌పై తీర్పు రిజర్వ్

మొదటి పేజి తరువాయి

రూ.100 కోట్లను డిమాండ్ చేశారని ఈడీ ఆరోపించించి. రెగ్యులర్ బెయిల్ కోసం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం ఢిల్లీలోని ప్రత్యేక కోర్టులో వాదనలు వినిపించింది. ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని ముద్దాయిగా చేర్చడాన్ని సమర్థించుకుంది. రాజకీయ పార్టీ నేరానికి పాల్పడిందంటే దానికి పార్టీ అధినేతే కారణంగా ఉంటారని పేర్కొంది. కాగా, కేజ్రీవాల్‌కు ఇదివరకు విధించిన జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో బుధవారం ఆయనను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. జులై 3 వరకు కస్టడీ గడువును పొడిగిస్తున్నట్లు ప్రత్యేక కోర్టు జడ్జి న్యాయ్ బింద్ తెలిపారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరఫున దాఖలైన బెయిల్ పిటిషన్‌పైనా ఇరుపక్షాల వాదనలను జడ్జి విన్నారు. పార్టీకి అవసరమైన నిధుల కోసం రూ.100 కోట్లు ఇవ్వాల్సిందిగా సౌత్‌గ్రూప్‌ను కేజ్రీవాల్ డిమాండ్ చేశారని ఈడీ ఆరోపించింది. ఈ మొత్తం హవాలా మార్గంలో గోవాకు చేరిందని తెలిపింది. మరోవైపు.. ఈడీ వాదనలను కేజ్రీవాల్ తరఫు న్యాయవాది తోసిపుచ్చారు. కేజ్రీవాల్ కేసు మొత్తం వాంగ్మూలాలపైనే ఆధారపడి ఉందని, అంతకుమించి ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. ఆ వాంగ్మూలాలు ఇచ్చిన వ్యక్తులందరూ ఇదే కేసులో నిందితులుగా, అప్రూవర్లుగా ఉన్నారని గుర్తు చేశారు. మరి కొందరైతే అరెస్టు చేయబోమనే హామీని దర్యాప్తు సంస్థ నుంచి పొందారని పేర్కొన్నారు. కేజ్రీవాల్ కస్టడీని పొడిగించడం తగదని వాదించారు. దీంతో విచారణ గురువారానికి వాయిదా పడింది.

# బొగ్గు గనుల వేలం ప్రకటనను వెంటనే ఆపేయాలి

ఖమ్మం: బొగ్గు గనుల ప్రైవేట్ పరంపై బీజేపీ బిల్ పెడితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటేసి మద్దతు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బిల్‌కు ఆమోదం చెప్పిన బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గురువారం ఆయన ఖమ్మంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సింగరేణి బొగ్గు బావి వేలం పాటలో పాల్గొనకుండా సింగరేణి సంస్థకు నష్టం తీసుకుని వచ్చేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని ధ్వజమెత్తారు. బొగ్గు బావులు వేలంలో పక్క వాళ్లకు వెళ్లకుండా అడ్డుకోలేకపోయిన బీఆర్ఎస్.. గోదావరి లోయలోని బొగ్గుగనులు తీసుకోవద్దని బీఆర్ఎస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.. తమ అనుచర కాంట్రాక్టర్ల కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ వల్లనే రెండు బొగ్గు గనుల ప్రభుత్వానికి రాకుండా పోయాయి" అని భట్టి విక్రమార్క నిప్పులు చెరిగారు. తెలంగాణ మీద ప్రేమ వున్నట్లు గా మాట్లాడుతున్న బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి.. శ్రావణపల్లి బొగ్గు వేలం కాకుండా చూడాలి.. తెలంగాణ ఆస్తులను కాపాడాలి. అన్ని పార్టీల తో కలసి ప్రధాన మంత్రి వద్దకు వెళ్తాం. తెలంగాణను పదేళ్లు నాశనం చేసిన బీఆర్ఎస్ ఇంకా అలానే వ్యవహరించాలని చూస్తుంది. సింగరేణి వేలంపై కేసీఆర్, కేటీఆర్‌లతో చర్చలకు సిద్ధంగా ఉన్నాం" అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు.

# మళ్లీ విధుల్లోకి.. సీఎం చంద్రబాబుకు వాలంటీర్లు వినతి

విజయవాడ: మళ్లీ తమను విధుల్లోకి తీసుకోవాలని సీఎం చంద్రబాబుకు వాలంటీర్లు విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వాలంటీర్లు...ఎన్నికల సమయంలో మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. జిల్లాల వారీగా పోటీ పడి రాజీనామా చేసిన వారంతా ఇప్పుడు...తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని టీడీపీ నేతలు, మంత్రులు చుట్టూ తిరుగుతున్నారు. వైసీపీ నేతల ఒత్తిళ్ల మేరకు రాజీనామాలు చేయాల్సి వచ్చిందని, తమ పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరుతున్నారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తుందని తమను బెదిరించి ఉద్యోగాలకు రాజీనామాలు చేయించారని వాపోతున్నారు. తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని సీఎం చంద్రబాబును వేడుకుంటున్నారు. తాము ఏ పార్టీకి సంబంధించిన వాళ్లం కాదని అంటున్నారు.రాజీనామా చేసిన వాలంటీర్లు ఇప్పుడు మంత్రులు చుట్టూ తిరుగుతున్నారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకోమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రస్తుతం ఉన్న వారితోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ...వాలంటీర్లకు రాజీనామా చేయొద్దని చెప్పామని, వారు వినలేదన్నారు. వైసీపీ నేతలు బలవంతంగా రాజీనామాలు చేయించారని చెబుతున్నారని, ముందుగా వారిపై కేసులు పెట్టి రండి అప్పుడు చూద్దాం అన్నారు. ఎన్నికలకు ముందు వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. వాలంటీర్లకు నెలకు రూ.10 వేలు అందిస్తామని, నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు.మంత్రి నిమ్మల రామానాయుడును వాలంటీర్లు కలిశారు. తమ ఉద్యోగాలు తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు. రాజీనామా చేయొద్దని తాను దండం పెట్టి చెప్పానని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తామని, జీతాలు కూడా పెంచుతామని చెప్పామన్నారు. కానీ వైసీపీ నేతలు మాయలో పడి రాజీనామాలు చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఇప్పుడు ప్రభుత్వ పాలసీ అని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.2019 ఎన్నికల్లో విజయంతో అధికారం చేపట్టిన వైఎస్ జగన్... గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, దానికి అనుబంధంగా గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారు. సుమారు రెండున్నర లక్షల మంది వాలంటీర్లను నియమించారు. వాలంటీర్ల తన సైన్యమని జగన్ పదే పదే చెప్పారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చేందుకు వాలంటీర్లు పనిచేశారు. దీంతో పాటు ఎన్నికల సమయంలో వైసీపీకి అనుకూలంగా పనిచేశారు. దీంతో అప్పటి ప్రతిపక్షాలు ఈసీకి ఫిర్యాదులు చేయడంతో వాలంటీర్లను ఎన్నికలకు దూరంపెట్టింది. దీంతో వాలంటీర్లతో రాజీనామాలు చేయించిన వైసీపీ నేతలు...వారితో తమ మద్దతుగా ప్రచారం చేయించారు. అయినా ఫలితంలేకపోయింది. ఇటీవల ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి చవిచూసింది. కేవలం 11 సీట్లకే పరిమితం అయ్యింది. ఇప్పుడు వాలంటీర్లు లబోదిబో మంటున్నారు. వైసీపీ నేతలు ఒత్తిడితో రాజీనామాలు చేశామని, తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వేడుకుంటున్నారు. ఏపీలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తుందా? లేదా? అనే సందిగ్ధం ఏర్పడింది. కొత్త వారిని వాలంటీర్లుగా తీసుకుంటారా? లేక పాత వారిలో కొంత మందికి అవకాశం కల్పిస్తారా? తెలియాల్సి ఉంది.

# అగ్నిగుండంలా ఢిల్లీ.. వడగాడ్పులకు తొమ్మిది రోజుల్లో 192 మంది నిరాశ్రయులు మృత్యువాత

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా రాజధాని ఢిల్లీలో పరిస్థితి దారుణంగా ఉంది. ఢిల్లీ మొత్తం నిప్పుల కొలిమిలా మారింది. ఓవైపు ఎండ తీవ్రత.. మరోవైపు నీటి సంక్షోభంతో ఢిల్లీ వాసులు అల్లాడిపోతున్నారు. రాత్రి సమయంలో కూడా వాతావరణం చల్లబడటం లేదు. గత 14 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా రాత్రి వేళ కూడా రాజధానిలో 35.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైంది. దీంతో వడదెబ్బకు ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. వడదెబ్బ బాధితులతో ఆసుపత్రులన్నీ కిక్కిరిపోతున్నాయి. ఇక ఉండేందుకు ఇల్లు లేక ఫుట్‌పాత్‌లపైనే కాలం వెళ్లదీసే నిరాశ్రయుల పరిస్థితి గురించైతే చెప్పాల్సిన అవసరం లేదు. జూన్ 11 నుంచి జూన్ 19వ తేదీ వరకూ తొమ్మిది రోజుల వ్యవధిలో ఏకంగా 192 మంది నిరాశ్రయులు ప్రాణాలు కోల్పోయారు. వడదెబ్బ కారణంగానే వీరంతా మరణించారని ఎన్జీవో సెంటర్ ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్ పేర్కొంది. %చీ+ూ% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అలెడియా మాట్లాడుతూ.. 'జూన్ 11 నుంచి 19వ తేదీ వరకూ తీవ్రమైన వేడి పరిస్థితుల కారణంగా ఢిల్లీలో 192 మంది నిరాశ్రయుల మరణించారు' అని తెలిపారు. కాగా గత ఐదేళ్లలో నమోదైన అత్యధిక మరణాలు ఇవే అని ఎన్జీవో తెలిపింది. 2019 జూన్ 11 నుంచి 19 వరకూ 143 మంది, 2020లో జూన్ 11 నుంచి 19 వరకూ 124 మంది, 2021లో జూన్ 11 నుంచి 19 వరకూ 58 మంది, 2022లో జూన్ 11 నుంచి 19 వరకూ 150 మంది, 2023 జూన్ 11 నుంచి 19 వరకూ 75 మంది నిరాశ్రయులు వడదెబ్బ కారణంగా మరణించినట్లు వెల్లడించింది. ఇప్పుడు మాత్రం ఏకంగా 192 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వివరించింది.

# 16 ఎంపీ సీట్లు గెలిచిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపగలిగింది

హైదరాబాద్: బీఆర్ఎస్ 16 ఎంపీ సీట్లు గెలిస్తే ఏం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారని... కానీ ఈరోజు ఏపీలో 16 స్థానాలు గెలిచిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపగలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 16 ఎంపీ సీట్లు వస్తే కేంద్రంలో మనం నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఈరోజు బీఆర్ఎస్‌కు లోక్ సభ స్థానాలు వస్తే కేంద్రంలో నిర్ణయాత్మక స్థానంలో ఉండేవారమన్నారు. కానీ ప్రస్తుతం తెలంగాణలో బీజేపీకి 8, కాంగ్రెస్‌కు 8 లోక్ సభ స్థానాలు ఉన్నాయని గుర్తు చేశారు. బొగ్గు గనులను వేలం పెట్టవద్దని నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారన్నారు. కానీ ఇప్పుడు బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని కిషన్ రెడ్డి చెబితే... రేవంత్ రెడ్డి పాల్గొంటానని ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. వేలం లేకుండా సింగరేణికి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఒడిశాలో రెండు గనులను నైవేలీ లిగ్నైట్ కంపెనీకి, గుజరాత్‌లోని గనులను అక్కడి ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారని గుర్తు చేశారు. తమిళనాడులోనూ ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారన్నారు.

# త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

మొదటి పేజి తరువాయి



మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉందని, రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందని తెలిపారు.

వ్యవసాయ రంగానికి సంబంధించి గత సంవత్సరం కంటే రూ.13 వేల కోట్ల రుణాలు అధికంగా మంజూరు చేసినప్పటికీ, సన్న చిన్నకారు రైతుల వాటా అనుకున్నంత మేర లేదని మంత్రి తుమ్మల అన్నారు. రాష్ట్రంలో 73.11 శాతం భూములు వారి చేతిలోనే ఉన్నాయని, వీరికి ఇచ్చే రుణాలను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ బ్యాంకులకు చెందిన 6,415 శాఖల ద్వారా సేవలందిస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 1,874 మాత్రమే ఉన్నాయన్నారు. వాటిని పెంచాల్సిన అవసరం ఉందని తుమ్మల చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగుకు బ్యాంకుల నుండి ప్రోత్సాహం కరువైందన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు, ఆర్‌బీఐ ప్రాంతీయ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్, నాబార్డు సీజీఎం సుశీల్ చింతల, ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ దేబశిష్ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

– 2024-25 వార్షిక రుణ ప్రణాళిక మొత్తం రూ.6,33,777 కోట్లు, ప్రాధాన్య రంగాలకు అడ్వాన్సులు రూ.2,80,550 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.1,34,138 కోట్లు, వ్యవసాయ రంగ కేటాయింపుల్లో పంట రుణాలకు రూ.81,478 కోట్లు. (గతం కంటే 10.95% పెరుగుదల), వ్యవసాయ పెట్టుబడులకు రూ.28,222 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.5,197 కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలకు రూ.19,239 కోట్లు, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు రూ.1,29,635 కోట్లు, గృహ రుణాలు రూ.10,768 కోట్లు, విద్యా రుణాలు రూ.2,706 కోట్లు, ఇతర రంగాలకు రూ.3,301 కోట్లు, 2023-24లో మొత్తం డిపాజిట్లు రూ.7,79,953 కోట్లు (గతం కంటే రూ. 96,547 కోట్లు వృద్ధి), మొత్తం అడ్వాన్సులు రూ.9,79,058 కోట్లు (గతం కంటే రూ.1,65,162 కోట్ల వృద్ధి), పంట రుణాలు రూ.64,940 కోట్లు. (లక్ష్యంలో 88.42% మంజూరు), వ్యవసాయ పెట్టుబడి రుణాలు, అనుబంధ రంగాలు, కార్యక్రమాలకు రూ. 47,935 కోట్లు (లక్ష్యంలో 121.89% ఇచ్చారు).

# శకుని పాచికల మాదిరి ఎన్నికల ఫలితాలు వచ్చాయి



ఎన్నికల్లో ఓడిపోయామన్న భావనను మనసులోంచి తొలగించండి... న్యాయంగా, ధర్మంగా చూస్తే మనం ఓడిపోలేదు, ప్రతి ఇంట్లోనూ మనం చేసిన మంచి ఉంది, ప్రతి ఇంటికీ మనం ధైర్యంగా వెళ్లగలం అని జగన్ స్పష్టం చేశారు. 2019తో పోల్చితే ఈ ఎన్నికల్లో వైసీపీకి 10 శాతం ఓట్లు తగ్గాయని, ఆ 10 శాతం ప్రజలు కూడా త్వరలోనే చంద్రబాబు మోసాలను గుర్తిస్తారని అన్నారు. కాలం గడిచే కొద్దీ ప్రజల్లో వైసీపీపై అభిమానం వ్యక్తమవుతుందని, 2029 నాటికి ప్రజలే రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ వైసీపీని అధికారంలోకి తెచ్చుకుంటారని జగన్ ధీమా వ్యక్తం చేశారు. "అసెంబ్లీలో మన బలం తక్కువ. కాబట్టి అసెంబ్లీలో మనం చేయగలిగింది కూడా పెద్దగా ఏమీ ఉండదు. అందుకే మనం ప్రజలకు చేరువ అవుదాం. నాకు వయసుతో పాటు సత్తువ కూడా ఉంది. ప్రజలకు దగ్గరయ్యేందుకు నేను మరింతగా పోరాడగలను. ప్రజాపోరాటాల్లో వైసీపీకి, ఈ జగన్ కు ఎవరూ సాటిరారు. చంద్రబాబు పాపాలు కూడా పండుతున్నాయి. ఇకపై ప్రజలకు మరింత దగ్గరయ్యే కార్యక్రమాలు చేద్దాం. రాబోయే రోజుల్లో నేను కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు వస్తాను. నష్టపోయిన ప్రతి కార్యకర్తను కలిసి ధైర్యం నింపుతాను. గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఓడిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కార్యకర్తల వద్దకు రాలేదనే మాట అనిపించుకోవద్దు. కార్యకర్తలే మన బలం. వారు కష్టాల్లోనూ మనతోనే ఉన్నారు. వైసీపీ జెండా పట్టుకున్న ప్రతి కార్యకర్తను మనం కాపాడుకోవాలి" అని జగన్ పిలుపునిచ్చారు. ఇక, రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో మనకు బలం ఉంది... నాలుగేళ్ల వరకు అవిశ్వాసం పెట్టే అవకాశం లేదు. చట్టం మనకు మద్దతుగా నిలుస్తుంది... ఈ చట్టాన్ని మార్చాలనుకున్నా కోర్టులు అందుకు అంగీకరించవు... ఎవరూ భయపడాల్సిన పనిలేదు అని జగన్ వ్యాఖ్యానించారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి... రాజీనామాలు చేయాలని బెదిరిస్తున్నారు... ఇలాంటి వారికి అండగా నిలవాలి అని పిలుపునిచ్చారు. అంతేకాదు, మన కోసం నిలబడ్డ సోషల్ మీడియా కార్యకర్తలు, వాలంటీర్లకు భరోసా ఇవ్వాలి అని జగన్ స్పష్టం చేశారు.

# '3 ముక్కలాట ఆడారు'

అమరావతి: ఏపీ అంటే అమరావతి, పోలవరం అని.. రాజధాని అంటే ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదని సీఎం చంద్రబాబు అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరూ ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతోనే అమరావతిలో రాజధాని నిర్మాణం చేపట్టామని చెప్పారు. పోలవరం పూర్తైతే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. రాజధాని అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి చిరునామా. ఆ తర్వాత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంస పాలన చూశాం. రాజకీయాలకు పనికిరాని, అర్హత లేని వ్యక్తి సీఎం అయితే ఎలా ఉంటుందో గత ఐదేళ్లలో ప్రత్యక్షంగా చూశాం. అందుకే జగన్ లాంటి ముఖ్యమంత్రి మనకు అవసరం లేదని ప్రజలు తిప్పికొట్టారు. ఇటీవల ఎన్నికల్లో కూటమికి కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టారు. వైసీపీ 11 సీట్లకే పరిమితమైంది. వైసీపీ హయాంలో అమరావతి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. 1631 రోజులు ఆందోళన చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అపార నమ్మకంతో ఆ పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు.' అని చంద్రబాబు అన్నారు.

అమరావతిపై వైట్ పేపర్

అమరావతిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. వైసీపీ హయాంలో ఎక్కడ వేసిన మట్టి అక్కడే ఉండిపోయిందని.. కనీసం 80 శాతం పూర్తైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఎన్నో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి, నీరు తెచ్చి అమరావతి శంకుస్థాపన చేశామని.. ఈ స్థల మహత్యమే అమరావతిని కాపాడిందని అన్నారు. ఐదేళ్లలో అమరావతికి భూములిచ్చిన రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.

**'పోలవరం రాష్ట్రానికి వరం'**

పోలవరం రాష్ట్రానికి వరమని.. కానీ వైసీపీ పాలనలో పోలవరం అది శాపంగా మారిందని చంద్రబాబు విమర్శించారు. 'పోలవరం పూర్తైతే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టును గోదారిలో కలిపేసింది. కేంద్ర నిధులతో పోలవరాన్ని కట్టి, నదుల అనుసంధానం వంటి విధానాలు, ఇక్కడి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. జగన్ పాలన ప్రజావేదిక కూల్చివేతతోనే ప్రారంభమైంది. వైసీపీ పాలనలో అమరావతిలోని నమూనాలను కొన్ని అల్లరిమూకలు ధ్వంసం చేశాయి. ఇక్కడి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్డు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అక్కడే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ అలానే నిలిచిపోయాయి. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉండాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. కేంద్ర ప్రోత్సాహంతో రాష్ట్రంలోని 11 కేంద్రీయ విద్యా సంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధికి స్పష్టమైన విధానం ప్రకటించాం.' అని వివరించారు.

**'3 ముక్కలాట ఆడారు'**

'వైసీపీ ప్రభుత్వం 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడింది. అమరావతి బ్రాండ్ దెబ్బతీయాలని చూశారు. విషం చిమ్మి సింగపూర్ కన్సార్టియం తరిమేశారు. స్వచ్ఛందంగా రైతులు భూములిస్తే ఎన్నో అవమానాలకు గురి చేశారు. రాజధాని ఏదీ అని చెప్పుకోలేని దుస్థితికి తీసుకొచ్చారు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలి. కర్నూలును ఆధునిక నగరంగా తయారుచేయాలి. రుషికొండను నాశనం చేశారు. ఎన్నో అప్పులు చేశారు. ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. గత సీఎంలు అభివృద్ధి చేశారు. జగన్లా ఎవరూ చేయలేదు.' అని సీఎం చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం, జగన్పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# నిర్మల సీతారామన్ రికార్డ్

ఢిల్లీ: ఇటీవల కేంద్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం 2024-25 బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇప్పుడు ప్రజలందరి దృష్టి త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ మీదనే ఉన్నాయి. గతంలో ఎన్నికల దగ్గరపడుతున్న వేళ పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదు. కాబట్టి త్వరలో నిర్మల సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024-25 బడ్జెట్ పేద ప్రజలకు, వేతన జీవులకు ఊరట కల్పించనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. సంవత్సరానికి రూ. 15 లక్షల నుంచి రూ. 17 లక్షల మధ్య సంపాదించే వ్యక్తులకు ఆదాయ పన్ను రేట్లను తగ్గించనున్నట్లు సమాచారం. మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. కొత్త పన్ను విధానంలో.. రూ. 3 లక్షల వరకు ఎలాంటి ట్యాక్స్ ఉండదని తెలుస్తోంది. రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు 5 శాతం పన్ను ఉంటుందని సమాచారం. అయితే ఈ పన్ను మినహాయింపు రూ. 5 లక్షల వరకు ఉంటే బాగుంటుందని. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వచ్చే నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. రాబోయే బడ్జెట్ మోదీ 3.0 ప్రభుత్వ ఆర్థిక ఎజెండాను వివరిస్తుంది. సంకీర్ణ ప్రభుత్వ కట్టుబాట్లకు తగిన విధంగా వనరులను పొందుతూనే సీతారామన్ ద్రవ్యోల్బణం పెరగకుండా వృద్ధిని ప్రేరేపించాల్సిన అవసరం ఉంది. ఈ ఎజెండా భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడం, 2047 నాటికి దేశాన్ని 'అభివృద్ధి చెందిన భారతదేశం'గా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ సవాళ్లను పరిష్కరించడం, ఉద్యోగాల కల్పన, మూలధన వ్యయాలను నిలబెట్టుకోవడం, ఆర్థిక ఏకీకరణను కొనసాగించడానికి ఆదాయ వృద్ధిని పెంచడం రాబోయే బడ్జెట్‌లో కీలక అంశాలుగా ఉన్నాయి. మొత్తం మీద ఓ వైపు ప్రజలకు అనుకూలమైన విధి విధానాలను రూపొందించడమే కాకుండా.. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా అడుగులు వేయనున్నారు.

నిర్మల సీతారామన్ రికార్డ్

జూన్ 20న ఆర్థిక మంత్రి పరిశ్రమ వాటాదారులతో ప్రీ-బడ్జెట్ సంప్రదింపులు జరుపుతారు. ఇది మోదీ 3.0 కింద మొదటి కేంద్ర బడ్జెట్ అవుతుంది. అయితే నిర్మలా సీతారామన్ ఇందులో చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయంలో మొరార్జీ దేశాయ్ రికార్డును అధిగమించి ఆరు పూర్తి బడ్జెట్‌లు, ఒక తాత్కాలిక బడ్జెట్‌తో కూడిన ఏడు.. వరుస బడ్జెట్ ప్రజెంటేషన్లను సీతారామన్ ప్రవేశపెట్టారు.

# అసెంబ్లీ బహిష్కరణా - పోరాటమా ?

మొదటి పేజి తరువాయి



అయితే గత ప్రభుత్వ విధ్వంసం మొత్తాన్ని ప్రజల ముందు ఉంచాలంటే పక్కాగా శ్వేతపత్రాలు సిద్ధం చేయాల్సి ఉందని.. అందుకే ముందుగా సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నికకే పరిమితం చేస్తున్నారని భావిస్తున్నారు. అయితే ఆ తర్వాత రెండు వారాలకయినా మళ్లీ పూర్తి స్థాయి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. పూర్తి స్థాయి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టాల్సి ఉంది. ఎన్నికల కారణంగా జగన్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ ను మాత్రమే ప్రవేశ పెట్టింది. ప్రమాణ స్వీకార సమావేశాలకు, ఆ తర్వాత జరగాల్సిన సమావేశాలకు మాజీ సీఎం జగన్ హాజరవుతారా.. లేకపోతే గతంలోలా బహిష్కరణ అస్త్రం ప్రయోగిస్తారా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఎందుకంటే ఏపీ రాజకీయాలు ప్రతిపక్ష నేత సభకు రాలేనంత ఘోరంగా గత ఐదేళ్లలో దిగజారిపోయాయి. టీడీపీ నేతలు ప్రతీకారం కోసం ఎదురు చూస్తున్నారని చెప్పాల్సిన పని లేదు. అందుకే సభకు వెళ్లడం.. అపరిమితమైన బలంతో ఉన్న అధికార పక్షాన్ని ఎదుర్కోవడం అంత తేలిక కాదన్న భావన ఉంది. అసెంబ్లీలో వైఎస్ఆర్‌సీపీకి కేవలం పదకొండు మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో గట్టిగా నిలబడి అధికారపక్షంగా తన వాయిస్ గా గడగడలాడించేవారు ఎవరూ లేరు. జగన్ కన్నా రాజకీయాల్లో సీనియర్ అయని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరోసారి గెలిచి అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. కానీ ఆయన తెరవెనుక రాజకీయ వ్యూహాల్లో దిట్ట కానీ అసెంబ్లీలో నిలబి సాధికారికంగా మాట్లాడి అధికారపక్షానికి కౌంటర్ ఇచ్చేంత టాకింగ్ పవర్ లేదు. ఉన్నదల్లా జగన్మోహన్ రెడ్డి మాత్రమే. ప్రతీ దానికి ఆయనే మైకందుకోవాల్సి ఉంటుంది. కానీ మైక్ ఎంత సేపు ఇస్తారన్నది కూడా పజిలే. ప్రధాన ప్రతిపక్ష హోదా గుర్తింపు వచ్చి ఉంటే.. అధికారపక్షంతో పాటుగా తమకూ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేయవచ్చు. సభా సంప్రదాయాలు కాపాడాలని కోరవచ్చు. కానీ ఇక్కడ వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష నేత హోదా రాలేదు. అంతకు మించి జగన్‌కు మందు వరుసలో సీటు లభిస్తుందో లేదో చెప్పలేని పరిస్థితి. స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటే అ నిర్ణయానికి శిరసావహించాల్సిందే. గత అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి 23 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాన ప్రతిపక్షనేతగా చంద్రబాబుకు హోదా ఉంది. అయినా అసెంబ్లీలో ఆయనను ఘోరంగా అవమానించారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే ఆయనను వ్యక్తిగతంగా కించ పరిచారు. ఆయన కుటుంబాన్ని ఘోరంగా తిట్టారు. ఈ తిట్లు తట్టుకోలేక ఆయన చాలెంజ్ చేసి బయటకు వెళ్లారు. కౌరవసభలా చేశారని.. గౌరవసభగా చేసి మళ్లీ ముఖ్యమంత్రిగా సభలోకి వస్తానని చాలెంజ్ చేసి వెళ్లారు.అలాగే అడుగు పెడుతున్నారు. గత సభలో ఇంత జరిగితే ఆ పరిస్థితులందటికి కారణమైన వైఎస్ఆర్‌సీపీ వారిని టీడీపీ సభ్యులు వదిలి పెట్టే అవకాశం ఉండదు. పైగా జగన్మోహన్ రెడ్డి ఓటమి భారంలో ఉన్నారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ను టార్గెట్ చేయడానికి టీడీపీ ఖచ్చితంగా ప్రయత్నిస్తుంది. ప్రజాస్వామ్య పద్దతుల్లో అయినా జగన్ పై ఎటాక్ ఖాయం.ఏ ప్రభుత్వం మారినా గత ప్రభుత్వంలో తప్పులు, అవకతవకలు అంటూ అసెంబ్లీలో ప్రకటనలు చేస్తుంది. జగన్ ప్రభుత్వం లో అలాంటివి లెక్కలేనన్ని ఉన్నాయని టీడీపీ చెబుతోంది. ఇప్పటికే కొన్ని శాంపిల్స్ రిలీజ్ చేసింది. జగన్ ప్రైవేటు నివాసానికి కోట్ల ప్రజాధనం వెచ్చి ఫర్నీచర్ తోపాటు ఇతర సౌకర్యాలు కల్పించుకోవడం, ఐదు వందల కోట్లు పెట్టి రుషికొండ ప్యాలెస్ ను నిర్మించుకోవడం... ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేయడం వంటివన్నీ బయటకు వస్తున్నాయి. అలాగే కొండంత అప్పులు చేశారని టీడీపీ నిందిస్తోంది. ఈ మొత్తం వ్యవహారాలపై వైట్ పేపర్లు రిలీజ్ చేయాలనుకుంటున్నారు. అంటే అది పూర్తిగా జగన్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందు పెట్టడమే. దీనికి కౌంటర్ ఇచ్చుకోవడం.. పదకొండు మంది ఎమ్మెల్యేలతో జగన్‌కు కష్టమవుతుంది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు జగన్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. మామూలుగా అయితే విస్తృత స్థాయి సమావేశం అవసరం లేదు. గెలిచిన ఎమ్మెల్యేలతో ఎల్పీ భేటీ నిర్వహించి నాయకుడ్ని ఎన్నుకుంటారు. ఇప్పటి వరకూ అలాంటి ఆలోచన చేయలేదు. నేరుగా విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చారు. అంటే ఖచ్చితంగా అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.గతంలో కూడాజగన్ ఓ సారి అసెంబ్లీ బ బహిష్కరణ నిర్ణయం తీసుకున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయకపోవడానికి నిరసనగా అసెంబ్లీని బహిష్కరించారు. తానే కాదు.. యాభై మంది వరకూ ఉన్న తన ఎమ్మెల్యేలను కూడా అసెంబ్లీకి పోనివ్వలేదు. అప్పుడు కూడా ఇలా విస్తృత స్థాయి సమావేశాన్ని లోటస్ పాండ్‌లో నిర్వహించి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు నిర్వహించబోయే విస్తృత స్థాయి సమావేశంపై అందుకే రాజకీయవర్గాల్లో ఆసక్తి వ్యక్తమవుతోంది. ఒక వేళ అసెంబ్లీ బహిష్కరణకు జగన్ నిర్ణయం తీసుకుంటే... ఆయనపై పారిపోయారని ముద్ర పడుతుంది. ధైర్యంగా ఎదుర్కుంటనే రాజకీయంగా గుర్తింపు ఉంటుందని చెబుతున్నారు. ఇదే విషయాన్ని జగన్ శ్రేయోభిలాషిగా పేరు తెచ్చుకున్న ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా చెప్పారు. పోరాడమని సలహా ఇచ్చారు. మరి జగన్ ఏం చేయబోతున్నారో ?

## వెలది కొత్తపాలెం గ్రామం నుంచి కాలినడకన పరిటాల గ్రామంలో ఉన్న శ్రీవీర అభయ ఆంజనేయస్వామి విగ్రహమునకు కాలినడకన చేరుకొని వారి మొక్కుకున్న మొక్కును జయప్రదం





నందిగామ (గౌతమ్ న్యూస్ ): చందర్లపాడు మండలం వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల కార్యదర్శి తాళ్లపల్లి నాగరాజు జనసేన పార్టీ అధినేత మన ప్రియతమ నేత ప్రజల అస్య జ్యోతి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలవాలని అసెంబ్లీలో అడుగు పెట్టాలని మొక్కుకున్న మొక్కు నెరవేరడంతో తాళ్లపల్లి నాగరాజు బర్ల చిన్నచిన్నయ తటి గోపి జిల్లేపల్లి గోపి వారి గ్రామస్తులు జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వీర మహిళలు వెలది కొత్తపాలెం గ్రామం నుంచి కాలినడకన పరిటాల గ్రామంలో ఉన్న శ్రీవీర అభయ ఆంజనేయస్వామి విగ్రహమునకు కాలినడకన చేరుకొని వారి మొక్కుకున్న మొక్కును జయప్రదంగా ఆనందంగా ఆనందభాష్పాలతో శ్రీఆంజనేయ స్వామి వారికి మొక్కును చెల్లించారు

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు బ్యాగ్స్ బూట్లు పంపిణీ చేసిన జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య





నందిగామ (గౌతమ్ న్యూస్ ): రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు బ్యాగ్స్ బూట్లు అదేవిధంగా రెండు జతల యూనిఫామ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాగా ఈరోజు వీరులపాడు మండలం లోని ఆరు హై స్కూల్స్ కి మరియు అల్లూరు ఎంపీపీ స్కూల్ కు వీరులపాడు మండల ఎంపీపీ తో కలిసి జడ్పీటీసీ అమర్లపూడి కీర్తి సౌజన్య విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులు విద్య పై దృష్టి పెట్టి మొదటి నుంచే ఎంతో ఆసక్తిగా చదవాలని సూచించారు అనంతరం మధ్యాహ్నం భోజనం యొక్క మెనూ ను పరిశీలించడం జరిగింది.

### నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో

## టీడీపీ శ్రేణుల సంబరాలు

### ఘనంగా నారా భువనేశ్వరి పుట్టిన రోజు వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ (గౌతమ్ న్యూస్ ): ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా భువనేశ్వరి సైతం ఎంతో కష్టపడి పని చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ.. పార్టీకి బలం చేకూర్చారు. ఇప్పుడు టీడీపీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి రావడంతో.. నారా భువనేశ్వరి పుట్టిన రోజు వేడుకలను ఎన్టీఆర్ జిల్లా నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. భారీ కేక్‌లను కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సౌమ్య ఆమె మాట్లాడుతూ, ప్రజలకు సేవల చేయడం, వ్యాపార చతురత, న్యాయం కోసం పోరాడటం పట్ల భువనేశ్వరి చూపే అంకితభావం స్ఫూర్తిదాయకమన్నారు.

## షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

## జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

మహబూబాబాద్, కురవి(గౌతమ్ న్యూస్ ): షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.



గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యుల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లో అలివేలు, నరసింహారావు ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. ఎర్రయ్య, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అంబరీష్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## నులిపురుగులను నివారనకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసిన

### డాక్టర్ బి కళావతి భాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్ ): జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు డి.వార్మింగ్ మాత్రల పంపిణీ కార్యక్రమంని డాక్టర్ బి.కళావతి భాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని చిన్నారులు నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని, ఏడాది నుండి 19 ఏళ్ల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఇవ్వడం జరిగిందని, ఇది పిల్లలకు ఎదుగుదలకు దోహదం చేచేస్తాయని, జిల్లాలో దాదాపు 1,74,240 మంది పిల్లలకి ఇవ్వడం జరుగుతుందని గురువారం వేసుకొని పిల్లలకు 27 వ తేదీన వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా పిల్లలందరికీ ఏడాదికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నామని, పిల్లల్లో ఉన్న నులిపురుగులను ఈ మాత్ర నివారిస్తుందని, ఏడాది నుంచి రెండేళ్ల వయస్సు గల పిల్లలకు 200 ఎంజి, సగం మాత్ర, నీటిలో కలిపి త్రాగించాలని, మూడేళ్ల నుండి 19



వయస్సు గల పిల్లలకు 400ఎంజి మొత్తం మాత్ర నమిలి మింగాలని కోరుతూ, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టల్స్, కళాశాలలో , అంగన్వాడి సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, సబ్ సెంటర్లలో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్ర వేసుకున్న కొందరు పిల్లలకు వాంతులు, వికారం, కలిగితే వెంటనే జాగ్రత్తలు తీసుకొని వైద్యులకు సమాచారం అందించాలని, అనారోగ్యంతో ఉన్న పిల్లలకు, మాత్రలు వేయవద్దని, అలాగే బలవంతం చేయవద్దని, సూచించడం జరిగింది. ముఖ్యంగా నులి పురుగులు ఉన్న పిల్లల్లో ఎదుగుదల లోపం ఉంటుందని నులిపురుగులు ఏర్పడితే నీరసంగా ఉంటారని చదువులో ఏకాగ్రత కోల్పోతారని, రాత్రిపూట నిద్ర లేకుండా నులిపురుగులు ఇబ్బంది పెడతాయని, పిల్లల్లో కడుపునొప్పికి నులిపురుగులు దారితీస్తాయని, మలబద్ధకం ఏర్పడుతుందని పేర్కొనడం జరిగింది. కావున తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, కె.వి.రాజు, పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్ఈఓ రామకృష్ణ, ఎం.ఎల్.హెచ్ పి.దీపిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త అరుణ, రాజేందర్, రేణుక పద్మ ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా బరిగెల భూపేష్ ఎన్నిక

### ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర తెలిపారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు ప్రపంచ పర్యావరణ సంస్థ(డబ్ల్యూఈఓ) జిల్లా అధ్యక్షులు బరిగెల భూపేష్ అధ్యక్షతన సంస్థ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి నాయుడు ,జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం నిర్వహించి రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్య సమస్యల మీద చర్చించి భవిష్యత్తులో జరగబోయే పర్యావరణ మహా ఉద్యమంలో జిల్లా నుంచి జాతీయస్థాయిలో రాష్ట్ర స్థాయిలో మరింత మంది నాయకులను అందించాలని బరిగెల భూపేష్ ని కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానంతో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపేష్ లాంటి సమర్థవంతమైన పర్యావరణ ఉద్యమకారుడు నాయకత్వంలో పాఠశాల విద్యార్థుల దగ్గర్నుంచి విశ్వవిద్యాలయం వరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించి ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణ కనీస అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం,ప్రతి వ్యక్తి సగటున రోజుకు 15 గ్రాముల నుంచి 20 గ్రాముల ప్లాస్టిక్ వ్యర్థాలను ప్లాస్టిక్ పదార్థాలను మైక్రో ప్లాస్టిక్ ను తింటూ ఉన్నారు దాని మూలంగా రోజురోజుకీ మనిషికి అనేక రకాల అనారోగ్య సమస్యలతో పుట్టుక దగ్గర నుంచి చావు దాకా మందుల మీద బతకాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి కోసం జీవిద్దాం ప్రకృతిలో జీవిద్దాం అన్న నినాదాన్ని మనమందరం ప్రతిరోజు పాటించాలి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అంటే దైవాన్ని కాపాడుకోవడం దైవంతో కలిసి జీవించడం అన్ని మతాల సారం పర్యావరణ పరిరక్షణ నిజమైన దైవం ముఖ్యంగా చిన్నపిల్లలందరూ దైవంతో సమానం కాబట్టి వారిలో ప్రతిరోజు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నేచర్ టీచర్ కార్యక్రమాన్ని తొందర్లో క్రాంతి నాయుడు, భూపేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారీ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాం అందుకు జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ రంగాల ప్రముఖులు ముఖ్యంగా సింగరేణి యాజమాన్యం, కొత్తగూడెం శాసనసభ్యులు, ప్రజా ఉద్యమాల నాయకుడు కూనంనేని సాంబశివరావు , జిల్లాకు చెందిన రాష్ట్రం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారం కూడా తీసుకొని జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ నిర్మూలన కోసం మహా ఉద్యమాన్ని నిర్మించబోతున్నాం అందుకు ప్రతి ఒక్కరి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చా. ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఉపేందర్ యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు సైదా బాబు, పలకాల ధర్మారావు, సామర్ల సమ్మయ్య, మొక్కల రాజశేఖర్ ,వీర్రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ లను పరిశీలన.

ఏటూరునాగారం(వెంకటాపురం)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ వెంకటాపురం మండల కేంద్రం లోని కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ లను క్షేత్ర




స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంకల వాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ పరిశీలించి వరద ప్రవాహ ఉధృతి నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను స్థానిక మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వాగులు ఉప్పొంగి రహదారులపై రాకపోకలకు ఆటంకం ఏర్పడితే పడవలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీల వివరాలు ముందుగానే సేకరించి డెలివరి సమయానికి ఆస్పత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.



లోతట్టు ప్రాంతాలలో ఉండే గ్రామస్తులను వెంటనే దగ్గర్లో ఉండే ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని సూచించారు. వరదల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం, జంతు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. గోదావరి నది వరద సమయం లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలకు దగ్గరగా ప్రవహించే వాగులను నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, స్థానికులు, వ్యాపారస్తులు వాగులను కలుషితం చేయకుండా చూడాలని మండల అధికారులు తరుచూ పర్యవేక్షణ చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బందిచే పరిశుద్ధ పనులు ప్రతి రోజు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ప్రత్యేక అధికారిని స్వర్ణ లత లేనిన, తహసిల్దార్ వరప్రసాద్ , ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎం పి ఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డి ఈ వెంకట సతీష్, ఏ ఈ శ్రీనివాస్ రావు , వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి.



ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: హైదరాబాదు, మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ ట్రైబల్ కమిషనర్ ఆఫీస్ లో ఈరోజు తెలంగాణ ఆశ్రమ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, హిందీ ఉపాధ్యాయులు మరియుతెలుగుఉపాధ్యాయులు తెలంగాణ అన్ని ఐ టి డి ఏ లో పనిచేస్తున్న గ్రేడ్-2 ఉపాధ్యాయులు ఈరోజు కమిషనర్ ఆఫీస్ కి వెళ్లి డైరెక్టర్ ఈ.వి.నరసింహారెడ్డి ని కలిసి గత కొన్ని సంవత్సరాలగా మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని ఆశ్రమ స్కూళ్లలో గ్రేట్టువేతనంపొందుతున్నాము, కావున ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న గ్రేట్ -2 ఉపాధ్యాయులని గ్రేడ్ -1 ప్రమోషన్ ఇవ్వాలని డైరెక్టర్ నరసింహారెడ్డిని దరఖాస్ ఇస్తూ, గ్రేటు ఉపాధ్యాయులు అందరూ కలిసి కోరడం జరిగినది. డైరెక్టర్ నరసింహారెడ్డి కూడా స్పందిస్తూ త్వరలోనే మీకు అందరికీ గ్రేడ్ వన్ ప్రమోషన్ చేయడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఏటూర్నాగారం ఐటిడిఏ ఆశ్రమ వ్యాయామ ఉపాధ్యాయులు చింత రమేష్, బి సునీత, సత్యవతి ,సిహెచ్ సతీష్ ,కే తిరుపతి తెలుగు ఉపాధ్యాయులు ద్రౌపతి, అరుణ ,శ్రీను, కే సత్యమూర్తి హిందీ ఉపాధ్యాయులు ఇంద్ర బులె పాల్గొనడం జరిగినది.

## గోదావరి కరకట్ట నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..... నాణ్యత ప్రమాణాలు పాటించాలి.



ఏటూరునాగారం (మంగపేట)(గౌతమ్ న్యూస్ ): న్యూస్ ములుగు జిల్లా స్టాపర్: గోదావరి కరకట్ట నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని గోదావరి నది కరకట్టను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. కరకట్ట నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 64 కోట్ల రూపాయల నిధులతో 2.5 కిలోమీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం పూర్తి అయితే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామలు సురక్షితంగా ఉంటాయని, కరకట్ట నిర్మాణంలో ఉపయోగించే ముడి సరుకు నాణ్యతను అధికారులు పరిశీలించాలని కాంట్రాక్టర్లు , అధికారు లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తహసిల్దార్ వీరస్వామి ఇరిగేషన్ డి ఈ రవికుమార్ , ఏఈ వలి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు..



## నులి పురుగుల నిర్మూలిద్దాం పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం

మున్సిపల్ కమిషనర్. టి మోహన్






మెట్పల్లి(గౌతమ్ న్యూస్ ): గురువారం రోజున మున్సిపల్ కమిషనర్ శ్రీ మోహన్ ఉర్దూ మీడియం పాఠశాలలో నట్టల నివారణ కొరకు స్కూల్ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడంజరిగింది కమిషనర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల రోజు కార్యక్రమం సందర్భంగా1-19 సంవత్సరంల పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయడం జరిగింది ఈ టాబ్లెట్ కడుపులో నట్టల నివారణ కొరకు రక్తహీనత ఉన్న వాళ్లకు పనిచేయడం జరుగుతుంది ప్రతి ఒక్కరూ టిఫిన్ చేసిన తర్వాత టాబ్లెట్ వేసుకోవాలని తెలిపినారు. మీ పిల్లలను నులి పురుగుల నుండి సంరక్షించండి. ఆరోగ్యకరమైన అలవాట్లు ఆనందకరభాల్యం.. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణి ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్. ముజీబ్.జగన్నాథం. సూపర్వైజర్ శారద.ఏఎన్ఎం లాస్య.ఆశా వర్కర్. తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి ఫీవర్ సర్వే



ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్ 20.06.24 తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా ఐలాపుర్ గుత్తికోయగూడంలో 1-19 సంవత్సరాల పిల్లలందరికి నులిపురుగుల నివారణ ఆవశ్యకత మరియు పాటించవలసిన ఆరోగ్యనియమాలు తెలిపి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది.మరియు ఇంటింటికి జ్వరాల సర్వే నిర్వహింహించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండాయి వైద్యాధికారి డా. హెచ్.ప్రణీత్ కుమార్, డాక్టర్ బి.నరహరి,ఫార్మసిస్ట్ భాస్కర్,ఎ న్ ఎం సమ్మక్క, ఆశలు , జయ మల్లీశ్వరి సునీత పాల్గొన్నారు.



## ప్రేమించి మోసం చేసిన యువకునికి పది సంవత్సరాల జైలు శిక్ష విధించిన

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్ ): పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన నిందితునికి పది సంవత్సరాలు జైలు శిక్ష, పది వేల జరిమానా, జరిమానా కట్టిని యెడల మరో ఆరు నెలల శిక్ష విధించిన జిల్లా న్యాయస్థానం. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిగ్నల్ కాలనీ చెందిన మనబోతుల శిరీష అమ్మాయిని అదే ప్రాంతానికి చెందిన శ్యామల కార్తీక్ తండ్రి మల్లయ్య ఇరవై రెండు సంవత్సరాలు వ్యక్తి తనను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన కారణంగా ఆ యువతి పురుగుల మందు తాగి చనిపోయారు ఆమె తల్లి మనబోతుల యశోద మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎఫ్.ఐ.ఆర 444/2017 కింద కేసు నమోదు చేసి పరిశీలించిన పోలీసు అధికారులు విచారణ అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా పరిశీలించిన మీదట యువతికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కారణంగా మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యువతీ కేసులో శ్యామల కార్తీక్ అనే నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష, పది వేల రూపాయాల జరిమానా, జరిమానా కట్టని యెడల ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్ర శేఖర ప్రసాద్ తీర్పు వెల్లడించినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు, కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు.

## అక్షరం విలువను గుర్తించిన రామోజీరావు చిరస్మరణీయుడు

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం : అక్షరం విలువను గుర్తించి ఆ అక్షరంతోనే సమాజ గతిని మార్చేందుకు తుదిశ్వాసవరకు కృషిచేసిన రామోజీరావు చిరస్మరణీయుడని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని మార్గదర్శిని చిట్ ఫండ్స్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రామోజీరావు సంతాప సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడాతూ సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించిన రామోజీ రావు తన కృషి, పట్టుదలతో మహోన్నతమైన వ్యక్తిగా ఎదిగారని, ఎంచుకున్న ప్రతిరంగంలోనూ అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయనకే సొంతమన్నారు. సినిమా, పత్రికా, టివి రంగాల్లో రామోజీ రావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు గర్వకారణమని, తెలుగువాడి సత్తాను ప్రపంచానికి చాటిన రామోజీరావు లేని లోటు తీరనిది, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు తమ రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో చిట్ ఫండ్స్ బ్రాంచ్ మేనేజర్ సునీత, సిబ్బంది సత్యనారాయణ, అచ్యుత్ రావు, శ్రీధర్, సత్యనారాయణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వ్యర్ధ పదార్థాలను వెయ్యరాదు...ఎస్సై తాజుద్దీన్



ఏటూరు నాగారం(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: రోడ్లపై చెత్త చెదారం వ్యర్థ పదార్థాలు. పడవేయకూడదని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఏటూరు నాగారం ఎస్ హెచ్ ఓ. ఎస్కె తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని రాణి రుద్రమదేవి కూరగాయల మార్కెట్ ఆవరణలో గురువారం కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కూరగాయల మార్కెట్లో వ్యాపారస్తులు చెత్త చెదారం. కుళ్లిన కూరగాయలు రోడ్డుపై ఇష్టం వచ్చినట్లు పడి వేయడంతో ప్రధాన రహదారి పై వ్యర్థ పదార్థాలు దుర్వాసన వెదజల్లుతూ రోడ్డు మొత్తం అపరిశుభ్రంగా ఉండడంతో కూరగాయల మార్కెట్ కు వచ్చే ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతారని. రోడ్డుపై నడిచే ప్రజలు వర్షాకాలం కావడంతో రహదారి బురద మయంగా మారి జారి కింద పడిపోయే ప్రమాదం ఉందని సూచించారు. వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు తమ షాపుల వద్ద చెత్త కుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ వారి వాహనం వచ్చినప్పుడు అందులో పడవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సుధాకర్. గోపి తదితరులు పాల్గొన్నారు



## గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

మిషన్ భగీరథ మొబైల్ సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ.

పొరపాట్లు జరగకుండా సర్వే పూర్తి చేయాలి.



ఏటూరునాగారం(వెంకటాపురం)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వెంకటాపురం మండల



కేంద్రంలో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వేయర్ తో మాట్లాడుతూ వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, సర్వే సమయంలో ఇబ్బందులు ఎదురైతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాలలో నిరంతరం నూతన గృహాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం మిషన్ భగీరథ సర్వేను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నల్లాల పనితీరు , నల్లల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా, కలుషితమైన నీరు వస్తుందా, కుటుంబ సభ్యులకు సరిపడా నీరు వస్తున్నాయా లేదా అనే అంశాలను స్థానికగ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ప్రత్యేక అధికారిని స్వర్ణ లత లేనిన తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎం పి ఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డి ఈ వెంకట సతీష్, ఏ ఈ శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## నులి పురుగులను నిర్మూలిద్దాం,పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం

### జిల్లా వైద్య ఆరోగ్య-శాఖ అధికారి,డాక్టర్ అప్పయ్య.



ఏటూరునాగారం(బండారుపల్లి)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాపర్: జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుకొని ములుగు మండలంలోని బండారుపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం పై నులిపురుగుల యొక్క ప్రభావం రక్తహీనత, పోషకాల లోపం,ఆకలి మందగించడం, బలహీనత మరియు ఆందోళన కడుపునొప్పి, వికారము, వాంతులు, విరేచనాలు బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఏర్పడతాయని,వీటిని



నివారించాలంటే పిల్లలందరూ ఆల్బెండజోన్ టాబ్లెట్లు వేసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ, జిల్లాలో 611 అంగన్వాడి సెంటర్లలో 13,349 మంది లబ్ధిదారులు ఉన్నారని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో 73,544 మంది లబ్ధిదారులు ఉన్నారని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు.నులిపురుగుల నివారణకు ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాలయాలో ఉపాధ్యాయులు అంగన్వాడీ సెంటర్లలో పని చేస్తున్న సిబ్బంది అందరూ సహకరించాలని కోరారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ వల్ల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గుతుందని ,పోషకాహార లోపంతో వచ్చే అనీమియా లాంటి వ్యాధులు ఏర్పడతాయని,ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, రాష్ట్రీయ బాల స్వస్థకార్యక్రమంవైద్యాధికారులు మల్లికార్జున్ ,శ్రీలత ,కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య,మానిటరింగ్ సూపర్వైజర్స్ సంపత్, దుర్గారావు, భాస్కర్, సంపత్రావు, డిపిఎమ్ఓ సాంబయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ డే రన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యం లో "అంతర్జాతియ ఒలింపిక్ డే" సందర్భముగా 20 తేదీ ఉదయం 7 గంటలకు దమ్మపేట ,ట్రైబల్ వెల్ఫేరె రెసిడెంటల్ కాలేజీ నుండి అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఒలింపిక్ క్రీడా జ్యోతి వెలిగించి రన్ ను ప్రారంభించారు .ఈ సందర్భముగా అయన మాట్లడుతూ స్వతహాగా వ్యాయమ ఉపాద్యాయుడు అయన నేను ఈ రన్ ను ప్రారభించటం సంతోషముగా వున్నదని ,ఒలింపిక్ క్రీడలలో దేశం తరపున పాల్గునటం క్రీడాకారుడి యొక్క అంతిమ లక్ష్యం గా ఉంటుందని ,దాని కోసం నిరంతరం క్రిడాకారులు శ్రమించాలని అప్పుడే ఒలింపిక్స్ క్రీడలలో మనదేశంకు పతకాలు సాధిస్తారని తెలిపారు ,ఈ ఒలింపిక్ డే రన్ జిల్లా లొని అన్ని నియోజకవర్గాలలో నిర్వహించటం ద్వరా జిల్లా లొని క్రిడాకారులు ఒలింపిక్స్ క్రీడల వైపు ఆకర్షితమ అవుతారని అన్నారు .తొలుత ఇటివల మరణించిన ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరి బి .హరనాథ్ రెడ్డి కి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు . తదుపరి ఒలింపిక్ పతాకాన్ని ఆరేం ప్రశాంత్ జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకుల ఊపి రన్ లో పల్గున్నారు ,ఈ సందర్భముగా అయన మాట్లడుతూ ఒలింపిక్ డే రన్ లో యువత ఎక్కువ సంఖ్య లో ఫల్గుని క్రీడాస్పూర్తి ని చాటాలని కొరారు .జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ ఈ రన్ 21 న భద్రచలం చేరుకుని , 22న ఇల్లందు చేరుకొని 23 న కొత్తగుడెం లో ముగుస్తుందని తెలిపారు . ఈ కార్యక్రము లో ఐ టి డి ఏ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు ,ట్రైబల్ వెల్ఫేరె కాలేజీ ప్రిన్సిపల్ బి .జను నాయక్ ,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి పి .నాగేందర్ ,జిల్లా బేస్ బాల్ సెక్రటరి ఇల్లుటూరి ప్రవీణ్ ,అథ్లెటిక్ కోచ్ జె.కృష్ణ ,పి .డి శ్వేతా ,పి ఈ టి ఇందు పల్గున్నారు .

## బయ్యారం ప్రజలను నమ్మించి 15 కోట్ల డబ్బుతో పారిపోయిన కైరంకొండ గణేష్ జాడ తెలిసేదెప్పుడు....!

ఉడాయించిన గణేష్ చట్ట పరంగా ఐపి పెట్టలే....!

పోలీసు కేసు అయ్యేనా....!

ప్రజలకు న్యాయం జరిగేదేలా..!

బయ్యారం (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కిరాణా,రియల్ ఎస్టేట్,కమిషన్ చిట్టీ





వ్యాపారం చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం నిర్వహించుకుంటూ మంచి పేరు తెచ్చుకొని ప్రజలను నమ్మించి సుమారుగా 186 మంది దగ్గర సుమారు 15 కోట్లరూపాయలు అప్పులు తీసుకొని ఈ నెల 9 తారీకు రాత్రి ఉడాయించడంతో బాదితులు ఆందోళన వ్యక్తం చేశారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9 న కైరంకొండ గణేష్ ఎవరికి తెలియకుండా ఇంట్లో సామాన్లు మొత్తం సర్దుకుని వెళ్లిపోయాడనే వార్త ఆ నోటా ఈ నోటా ప్రచారం జరిగి బయ్యారం మండలం మొత్తం తెలియడంతో స్థానికుల దగ్గర తీసుకున్న అప్పులు ఎక్కడ పోతాయని భావిస్తున్న తరుణం లో కైరం కొండ గణేష్ ఈ నెల 13,14 తారీకులలో అప్పులు ఇచ్చిన వారికి లాయర్ నోటీసులు పంపించి చట్ట పరంగా ఐపి పెట్టేందుకు ప్లాన్ చేసుకొని హాల్ చల్ చేశారు. వారిలో 116 మందికి వాట్సప్ ఫోన్ నెంబర్ లకు లీగల్ నోటీసులు సోషల్ మీడియాలో పెట్టారు.వెంటనే కైరం కొండ గణేష్ ను పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి పట్టుకొచ్చేనా..! లేక వదిలేషేనా...! బాదితులు చర్చించుకుంటున్నారు. అప్పులిచ్చినా బయ్యారం ప్రజలకు న్యాయం చెయ్యాలని బాధితులు జిల్లా అధికారులను, ఎమ్మెల్యే లను, మంత్రులను కోరుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, అప్పులిచ్చిన వారికీ తగు న్యాయం చెయ్యాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అతడు అప్పులు తీసుకున్న 15 కోట్ల ఆర్థిక లావాదేవీలపై ఐటి అధికారులు ఆరా తీసి అతనిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని బాదితులు వేడుకుంటున్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం (ములుగు)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాపర్: ప్రణాళిక బద్ధంగా వరదల బారి నుండి ప్రజలను రక్షించాలని పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. శిధిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి వారిని పునరావస కేంద్రాల తరలించాలి. గ్రామపంచాయతీ వాహనాలు సిద్ధం చేసుకోవాలి. వర్షాకాలంలో అటవీ ప్రాంతాలలోని అనుమతి లేని జలపాతాలకు పర్యాటకు వెళ్తే కేసులు నమోదు. వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి.హెచ్. మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురవడం వల్ల వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని అన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, అత్యవసర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను , మత్స్య కారులను ప్రతి గ్రామాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని, వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్లు కొమ్మలను



తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు , గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిధిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు , ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాల లో , రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కె సత్య పాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలి.

ఎంపీడీవో జ్యోతిలక్ష్మి....ఎంఈఓ భీమ్ సింగ్.



కొండాపూర్(**గౌతమ్ న్యూస్ ):** మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలను గురువారం రోజున ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, ఎంఈఓ భీమ్ సింగ్ పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్, టెస్ట్ బుక్స్, బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలనీ అన్నారు. ప్రభుత్వం విద్య రంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగాలలో చేరుతున్నారని గుర్తు చేశారు. అనంతరం కంప్యూటర్ రూమ్, వంటగదిని సందర్శించి విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారు సూచించారు. ఎప్పటికప్పుడు వంటగదిని శుభ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్





అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం అశ్వారావుపేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండలం, పెద్దిరెడ్డిగుడెం గ్రామ పంచాయతీ లోని ఎర్రకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించరు. తదనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలను చేశారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు అల్ బెండ్ జోల్ మందులను అందజేశారు. ఈ కార్యక్రంలో మండల తాసిల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, మండల పంచాయతీ అధికారి షబానా, విద్య శాఖ అధికారి సత్తేన సత్యన పల్లి రాయణ, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రింయంక, ఇంజనీర్లు, వివిధ శాఖల అధికారులు పాఠశాలలు కు రావడం జరిగింది. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉండేటి ఆనంద్ కుమార్ ను అడిగి తెలుసుకునారు.

## మండల వ్యాప్తంగా నులి పురుగుల నివారణ దినోత్సవం విజయ వంతం మండల

వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక



అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్ ):** మండల వ్యాప్తంగా చేపట్టిన నులిపులువురు నివారణ దినోత్సవం గురువారం విజయవంతంగా జరిగింది. మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక అన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ఒకటి నుండి 19 సంవత్సరాల 7412 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు మింగించడం జరిగింది అని అన్నారు. దాదాపుగా 98.1% శాతం లక్ష్యం పూర్తి చేయడం జరిగింది అన్నరు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట లో జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్, వైద్య అధికారి ప్రియాంక పర్యవేక్షణలో విద్యార్థులకు నూలి పురుగుల మాత్రలు మింగించి ప్రారంబోత్సవం చేయడం జరిగింది అన్నరు. వరితోపాటుగా మండల తాసిల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేశారు.

# దళితుల తలరాత మార్చబోతున్న అంబేద్కర్ అభయహస్తం పథకం

దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్న కుమార్.

అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులందరికీ మొదటి విడతగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు అందజేయాలని కోరుతూ పత్రిక ప్రకటన ద్వారా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కారపు రత్నకుమార్ గురువారం పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులందరికీ అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు అందజేస్తామని ఆనాడు ఎన్నికలలో వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అన్న మాట ప్రకారమే దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు దళితులకు అందజేయబోతున్నారన్న సమాచారంతో పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జర్నలిస్టులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు ఇస్తామని మోసం చేసిందని ఆనాడు దళితులు దళిత



జర్నలిస్టులు మోసపోయారని నేడు ఆ పరిస్థితి ఉండదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వ్యక్తని ఆయన ఒక శక్తి అని అన్నమాట ప్రకారంగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలు దళితులఅందరికీ ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా ముందు మొదటి విడతగా దళిత జర్నలిస్టుల అందరికీ అందే విధంగా చూడాలని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి విశ్వాసం దళిత జర్నలిస్టులకు ఉన్నదని కాంగ్రెస్ గెలుపులో దళిత జర్నలిస్టులు కూడా పాత్ర పోషించారని దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని రేవంత్ సర్కార్ యోచిస్తోంది. ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇవ్వనుంది. దీనిపై కసరత్తు మొదలు పెట్టింది. త్వరలోనే కొత్త గైడ్లైన్స్ రానున్నాయి. కలెక్టర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకు, బీఆర్ఎస్ వాళ్లకు దళితబంధు ఇచ్చారనే ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. 10 లక్షల్లో ఎమ్మెల్యేలే సగం తీసుకున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈసారి పకడ్బందీగా పథకం అమలుకు ప్రణాళికలు రూపొందిస్తోంది కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం. వయసు, ఆదాయం, ఆస్తి పరిగణలోకి తీసుకుని లబ్ధిదారుడి ఎంపిక చేయనుంది. ఒక్కరికి రూ.12 లక్షలు ఇవ్వనున్న నేపథ్యంలో దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు మొదటి విడతగా అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోగు జాన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ డిమాండ్ చేసినారు.

## కార్మికవర్గానికి దిక్సూచి ఏఐటీయూసీ

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్.

జిల్లా మహాసభల ప్రచార కరపత్రాలను విడుదల చేసిన నేతలు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని సంఘం జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఈ నెల 23న జరగనున్న ఏఐటీయూసీ జిల్లా ద్వితీయ మహాసభల ప్రచార కారపత్రాలని జిల్లా కమిటీ ఆవిష్కరించి విడుదల చేశారు. అనంతరం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీనేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో జరుగుతున్న ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కంచర్ల జమలయ్య, వి.మల్లికార్జునరావు, జి నగేష్, జె గట్టయ్య, రాజేశ్వర్ రావు, నేరెళ్ల రమేష్, కొత్తూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ సి హెచ్ పి సొసైటీ ఎలక్షన్లలో నామినేషన్ దాఖలు చేసిన

ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం నాయకులకు మద్దతు తెలిపిన కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి ఆర్ సి హెచ్ పి లో క్రెడిట్ సొసైటీ ఎలక్షన్ల సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ సభ్యులు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి గుర్తింపు కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వట్టి కొండ మల్లికార్జున్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గనిగల వీరస్వామి , ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్. నాగేశ్వరరావు , ఏరియా ఆఫీస్ బేరర్ ఎస్ .శ్రీనివాస్ కే .రాజేశ్వరరావు గుమ్మడి .వీరయ్య, బండారి .మల్లయ్య .ఈ. రామచందర్ ,కరుణాకర్ , తిరుపతి పాల్గొనగా. సొసైటీ ఎలక్షన్ల కు నామినేషన్ వేసిన సభ్యులు జె. గట్టయ్య ,ఎం .సురేందర్ , ఎం .గోపి కృష్ణ ,పి వసంత మూర్తి, ఉర్సు శివ దర్శన్ తో మొత్తం ఐదుగురు సభ్యులు ఏఐటీయూసీ ప్యానల్ ద్వారా నామినేషన్ వేయడం జరిగింది.

## నులి పురుగులను నిర్మూలిద్దాం పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి.



కురవి (**గౌతమ్ న్యూస్ ):** జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుకొనికురవి మండలంలోని లింగ్యతండా (బలపాల )తెలంగాణ డి ఎన్ టీ పీ యస్ స్కూల్ లో నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా 19 సంవత్సరాల లోపు వయసుకలిగినవిద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం పై నులిపురుగుల యొక్క ప్రభావం రక్తహీనత, పోషకాల లోపం,ఆకలి మందగించడం, బలహీనత మరియు ఆందోళన కడుపునొప్పి, వికారము, వాంతులు, విరేచనాలు బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఏర్పడతాయని,వీటిని నివారించాలంటే పిల్లలందరూ ఆల్బెండజోన్ టాబ్లెట్లు వేసుకోవాలని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ వల్ల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గుతుందని ,పోషకాహార లోపంతో వచ్చే అనీమియా లాంటి వ్యాధులు ఏర్పడతాయని,ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బలపాల వైద్యాధికారి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బలపాల వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు,స్కూల్ లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పై లైంగిక వేధింపులు

మెట్పల్లి (**గౌతమ్ న్యూస్ ):** 12-06-2024 రోజున ఒక మైనర్ బాలిక పై లైంగిక వేధింపులకు గురైనది తెలుసు కొని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యా దు మేరకు అరపేట (బత్తిని నవదీప్ ) పైనా కేసు నమోదు కాగా ఈరోజు జ్యుడీషియల్ కస్టడీ గురించి రిమాండ్ కి తరలించారు.అని ఎస్ఐ చిరంజీవి తెలిపారు..

# జిల్లా అధికారి సెలవులపై పోతే ఇన్చార్జి బాధ్యత ఇవ్వని అధికారులు

### ఇంచార్జి బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంలో మతలబేంటి......?



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్ ):** గత వారం రోజులుగా సమాచార సంబంధాల శాఖ జిల్లా అధికారి సెలవులో ఉన్నప్పటికీ జిల్లా అధికారి స్థానంలో కనీసం ఎవరికి జిల్లా కలెక్టర్ ఆ శాఖ కమిషనర్ బాధ్యతలు అప్పగించక పోవడం గమనార్హం. మహబూబాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎన్నికల ముందు జిల్లా అధికారిగా రాజేంద్ర ప్రసాద్ విధులలో చేరిన కొద్ది రోజుల్లోనే సెలవు పై వెళ్ళగా వెంటనే ఆ ఎన్నికల కమిషన్ ఏమైనా చర్యలు తీసుకుంటారోనని ఆ స్థానంలో ఇంచార్జీగా ఒక మహిళ అధికారిని బి.ప్రేమలత ను నియమించారు. ఆ మహిళ అధికారి ఎన్నికల అనంతరం సెలవు పెట్టారు. కానీ ప్రభుత్వంకు సంబంధించి ఏ సమాచారం ప్రజలకు మీడియా ద్వారా చేరాలంటే జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయం నుండి జిల్లాలో ఉన్న వివిధ మీడియా ప్రతినిధులకు సమాచారం అందించాలంటే ఇంచార్జ్ అధికారి లేకుండా ఒక టైపిస్ట్ తో అందించడం ఏంటని సర్వత్ర మీడియా ప్రతినిధులు చర్చించుకుంటున్నారు. గురువారం జరిగిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటొత్ హుస్సేన్ నాయక్ మహబూబాబాద్ జిల్లాలో మొదటి సారి అధికారిక ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నా, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లేక పోవడం ఎంత దౌర్భాగ్యం. జిల్లాలోని ప్రజలు అదికారులు జర్నలిస్ట్ లు చర్చించుకోవడం గమనార్హం.

# హిందూ సమాజ్ ఆధ్వర్యంలో 350 హిందూ సామ్రాజ్య దినోత్సవం

### చౌకీదారు రవీందర్



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్ ):** హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా మానుకోట జిల్లా కేంద్రంలో మానుకోట హిందూ సమాజ్ ఆధ్వర్యంలో 350 హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ధారా హిందూ భారతి గారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటామని శివాజీ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజం కోసం హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రవీందర్ చౌకీదారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని చుట్టూ ఉన్న మొగల్ సామ్రాజ్యాలతో పోరాటం చేసి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించారని ఆయన జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని ఛత్రపతి శివాజీ గనక ఆ రోజు హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించకపోతే నేటి పరిస్థితులు చాలా దారుణంగా ఉండేవని ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానుకోట హిందూ సమాజ్ సభ్యులు రాణా శంకర్, ప్రేమ్ సాగర్ జల్లి ప్రశాంత్, చుక్క వినయ్, కొండ్లే బద్రీనాథ్, శ్రావణ్, మాలోత్ సాయి, దుగ్గి సంపత్, లక్ష్మణ్ ఇంకా ముఖ్యమైన సభ్యులు పాల్గొన్నారు.

# రూ. 2 లక్షల రుణమాఫీ తెలంగాణలోని వ్యవసాయ వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్న ప్రభుత్వం




హైదరాబాద్(**గౌతమ్ న్యూస్ ):** రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాజనకమైన వార్తను అందించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన కీలక హామీల్లో రైతు రుణాల మాఫీ ఒకటి. రూ.కోట్ల రుణాలను మాఫీ చేసేందుకు సమగ్ర విధివిధానాలు రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. ఒక్కో రైతుకు ఒక్కో సందర్భంలో రూ.2 లక్షలు. ఈ విధానాలను రూపొందించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), బ్యాంకులతో కొనసాగుతున్న సహకారాన్ని మంత్రి తుమ్మల వివరించారు.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైతు రుణ మాఫీ కార్యక్రమం రైతులకు మరింత భరోసానిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కీలక వాగ్దానమైన రుణమాఫీకి సంబంధించి ప్రత్యేక విధానాలు, మార్గదర్శకాలను ప్రభుత్వం చురుగ్గా రూపొందిస్తోంది. రూ.లక్ష హామీ ఒక్కో రైతుకు 2 లక్షల రుణమాఫీ తెలంగాణలోని వ్యవసాయ వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తోంది.వ్యవసాయ ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం దృఢంగా వ్యవహరిస్తోంది.జమ చేయబడ్డాయి. ఇది మునుపటి పరిపాలనలో అనుభవించిన జాప్యాలతో పోల్చితే గణనీయమైన అభివృద్ధిని సూచిస్తుంది, ఇది సత్వర మరియు సమర్థవంతమైన అమలుకు ప్రభుత్వం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది.ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆందోళనలను ఉద్దేశించి మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతు సంక్షేమం విషయంలో రాజకీయ అవకాశవాదం ఉందని విమర్శించారు. గత వాగ్దానాలు మరియు చర్యల మధ్య అసమానతను ఆయన హైలైట్ చేశారు, ముఖ్యంగా రైతు బంధు నిధుల ఆలస్యం మరియు పాక్షిక రుణమాఫీకి సంబంధించి. కరువు పరిస్థితులు వంటి వాస్తవమైన ఆందోళనలను రాజకీయం చేసే ప్రయత్నాలను కొట్టివేస్తూ, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నాలలో ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది.ముగింపులో ప్రభుత్వం ప్రకటించిన రూ. ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ వ్యవసాయ సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధికి దాని తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. చురుకైన చర్యలు మరియు సహకార ప్రయత్నాలతో, ప్రభుత్వం రైతులపై ఆర్థిక భారాలను తగ్గించడం, వ్యవసాయ శ్రేయస్సును ప్రోత్సహించడం మరియు తెలంగాణ అంతటా సమ్మిళిత వృద్ధిని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# న్యాయం చేయాలంటూ విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్(**గౌతమ్ న్యూస్ ):** నీట్- యూజీ ప్రవేశపరీక్ష 2024'లో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. బిహార్‌లో ఈ పరీక్ష క్వశ్చన్ పేపర్ లీకైనట్లు వార్తలు రాగా కేంద్ర ప్రభుత్వం, నేష నల్ టెస్టింగ్ ఏజెన్సీ వార్తల ను ఖండించింది. అయితే, పేపర్ లీక్ నిజమేనని తాజాగా బయటికొచ్చింది. పరీక్ష ముందు రోజు రాత్రే నీట్ క్వశ్చన్ పేపర్ తమకు అందిందని బిహార్‌లో అరెస్ట యిన కొందరు విద్యార్థులు పోలీసుల ఎదుట అంగీక రించడం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్‌తో పాటు ముగ్గురు నీట్ అభ్యర్థులు కూడా ఉన్నారు. వీరిలో ఓ అభ్యర్థి జూనియ ర్ ఇంజినీర్‌కు స్వయానా మేనల్లుడు కావడం గమనార్హం. రాజస్థాన్‌లోని కోటాలో నీట్‌కు ప్రిపేర్ అవుతున్న తనకు తన మామయ్య ఫోన్ చేసి పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశానని, ఇంటికి రమ్మని పిలిచారని సదరు అభ్యర్థి పోలీసులకు తెలిపారు. నీట్ పరీక్ష మే 5 తేదీకి ఒక రోజు ముందు అంటే మే 4వ తేదీ రాత్రి తన స్నేహితుల ను తీసుకుని మామయ్య వద్దకు వెళ్లానని.. అక్కడ తనకు నీట్ ప్రశ్నపత్రం, ఆన్సర్ షీట్ ఇచ్చారని తెలిపారు. రాత్రంతా వాటిని తాము బట్టీపట్టి మరుసటి రోజు పరీక్షా కేంద్రానికి వెళ్లిన తర్వాత ప్రశ్నపత్రాన్ని చూస్తే.. ముందు రోజు మామయ్య ఇచ్చిన పేపర్‌తో పూర్తిగా మ్యాచ్ అయ్యిం దని ఆ నీట్ అభ్యర్థి పోలీసులకు వెల్లడించాడు. పరీక్షల నిర్వహణలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విద్యార్థులకు అన్యాయం చేయొద్దంటూ రోడ్డెక్కారు. తక్షణమే సిబిఐతో విచారణ జరిపించాలంటూ అభ్యర్థు లు కోరుతున్నారు...

# గ్రామపంచాయతీ పైపులైన్ డ్రైనేజ్ కబ్జా పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది



అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్ ):** రజక వృత్తి దారుల సంఘం అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షురాలు సాలికుల శివకుమారి అధ్యక్షతన ముక్కెర బజార్ లోని గ్రామపంచాయతీ పైపులైన్ కబ్జా గురైందని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ సెక్రెటరీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిం ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారు గత 20 సంవత్సరాల క్రితం పంచాయతీ పైప్లైన్ నిర్మాణం నిర్మాణం చేపట్టారని అటువంటి నిర్మాణాన్ని గ్రావెల్ రోడ్ డ్రైనేజీని డ్రైనేజీలో ఉన్న పైప్ లైన్ ని కొందరు అగ్రకుల పెత్తందారులు కావాలని కబ్జా చేసి గ్రామపంచాయతీ పైపులైన్ పైనే ప్రహరీ గోడ నిర్మాణం చేశారని వెంటనే అటు నిర్మాణాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ పైపులైను బయటికి తీయాలని డిమాండ్ చేశారు ఆ పైప్ లైన్ బేస్ చేసుకుని గ్రావెల్ రోడ్డుని కొనసాగించాలని డిమాండ్ చేశారు

### వడ్లకుంట హుస్సేన్ మాట్లాడుతూ :-

గత 30 సంవత్సరాల క్రితం నుండి పెద్దిరెడ్డి గూడెం గ్రామం ముక్కెర బజారు నందు గ్రామపంచాయతీలో ఇంటి నెంబర్లు - 5-114/1 పొంది ఇంటి పనులు,పంపు బిల్లులు కరెంటు మీటరు కనెక్షన్ పొంది జీవిస్తున్నాను గత 15 సంవత్సరాల క్రితమే నా ఇంటి ముందు గ్రావెల్ రోడ్డు పంచాయతీ వారు 3 దఫాలు పోశారు ఇటీవల.5 సంవత్సరాల క్రితం నా ఇంటికి పడమర బాగానే ఉన్నా గ్రామపంచాయతీ గ్రావెల్ రోడ్డు,పైబాగానే ఉన్న మిరియాల రాఘవయ్య గారి గుడిసె మరియు సైదమ్మ గారి గుడిసెను స్థలాన్ని మా గ్రామానికి అగ్రకులానికి చెందిన బోయిన్పల్లి సాంబయ్య తండ్రి నరసయ్య అనే వ్యక్తి కొనుగోలు చేసి పంచాయతీ పరిమిషన్లు అనుమతులు ఎమ్మార్వో నుండి, నాలా, పర్మిషన్లు, లేకుండానే, 1/70 యాక్ట్ ఉన్న పక్క డాబా నిర్మాణం చేసి,ఆ ఇంటికి గ్రామ పంచాయతీ వారు వేసిన రెండున్నర అంగుళాల పైపులైన్ వదిలి , గ్రావెల్ పోసిన రోడ్డు సైడ్ వాళ్లను, వదిలి, ప్రహరీ గోడ నిర్మాణం ఆనాడు చేసుకున్నాడు, ఆనాడు ఎటువంటి ఇబ్బంది నాకు కలిగించలేదు కానీ ది:2022 లో గ్రామపంచాయతీ రోడ్డు నాదని నన్ను నడవనీయకుండా ఇబ్బంది కలిగే చేస్తే ఆనాడు స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ, ఎంపీవో . ఎమ్మార్వో. స్థానిక పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయగా వారి సమక్షంలో తను నిర్మాణం చేసుకున్న ప్రహరీ గోడకు బయటపక్క గ్రామపంచాయతీ పైప్ లైన్ నుండి మా ఇంటి డ్రైనేజ్ వరకు 12 అడుగుల రోడ్డు తీయడం జరిగింది అట్టి విషయాన్ని నేను, ఆర్.టీ .ఐ . ద్వారా మా ఇరువురి మధ్య 12 అడుగుల గ్రావెల్ రోడ్డు దారి స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఉందని సమాచారం తీసుకోవడం జరిగింది 2023 సం"లో మరల బోయినపల్లి సాంబయ్య, గ్రామ పంచాయతీ వారు నిర్మించిన సైడ్ వాళ్లను మరియు గ్రామ పంచాయతీ 2:30 పైపులైను కబ్జా చేసి పైపులైన్ పైనే ప్రహరీ గోడ నిర్మాణం చేశారు, ఈ విషయంపై ఆనాటి సెక్రటరీ గారికి ఉన్నతి అధికారులు వినతులు ఇచ్చి స్పందించకపోతే గౌరవ హైకోర్టుకోర్టుకు డబ్ల్యూ. పి . నో. 6943ఓఎప్. 2023 వెల్లడం జరిగింది . రెండు నెలల క్రితం ఈ సంవత్సరం 05-03- 2024న గ్రామపంచాయతీ వారు గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసి మా బజారుకు 90 మీటర్ల సిసి రోడ్డు 12 అడుగుల వెడల్పుతో ఆర్ అండ్ బి. రోడ్డు నుంచి మాఇంటి వరకుమంజూరు చేయటం జరిగింది, .అట్టి సిసి రోడ్డును మా ఇంటి ముందున్న బోయిన్పల్లి సాంబయ్య,సి.సి. రోడ్ మా ఇంటి ముందు పోయకుండా ఆపినారు,కావున గ్రామపంచాయతీ డ్రైనేజ్ మరియువాటర్ పైపులైన్ కబ్జా కాపాడి, అక్రమ నిర్మాణ ప్రహరిని తొలగించి ఆ వ్యక్తి . పై చట్టపరమైన చర్యలు తీసుకొని నా ఇంటి వరకు మంజూరైన సి.సి.రోడ్ కొనసాగించాలని లేని ఎడల ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని అనడం జరిగింది అనంతరం పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేష్ వినతి పత్రం గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు నంద్యాల వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, పసుపులేటి, బిక్షం, చాగంటి సత్యం,రామకృష్ణ ఐటెం రాజుల రాము, తదితరులు పాల్గొన్నారు

**ఇట్లు**

**మీ విధేయుడు వడ్లకుంట హుస్సేన్ రజక**

**ఎర్రగుంట గ్రామపంచాయతీ ముక్కెర బజార్**

**సెల్ నెంబర్ 9618847057**

# గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి

- విద్య హక్కు చట్టాన్ని గాలికి వదిలేసిన కలెక్టర్
- గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఎస్టి కమిషన్ నెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన బోడ రమేష్ నాయక్
- మెడికల్ కాలేజీ గిరిజన భూ బాధితులకు న్యాయం చేయాలి
- భూ కబ్జాలకు పాల్పడిన మాజీ ప్రజా ప్రతినిధులు వారి బినామీలపై అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- అవినీతి అక్రమాలకు పాల్పడుతు గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్న డీఈఓ రామారావును సస్పెండ్ చేయాలి
- మహబూబాబాద్ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- ప్రైవేటు విద్యాసంస్థలలో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రణ చేసి పర్మిషన్ లేని విద్యాసంస్థలను రద్దు చేయాలి
- బోడ రమేష్ నాయక్
- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్



మానుకోట జిల్లా (**గౌతమ్ న్యూస్ ):** గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి గ్రీవెన్స్ లో పాల్గొని మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజనలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ అతి పెద్ద గిరిజన జిల్లా ఈ గిరిజన జిల్లాలో ఉన్న గిరిజనులు గత ప్రభుత్వ అవినీతి అక్రమాల పరిపాలన వలన గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులకు గురై అనేక నష్టాల పాలైనారు. మహబూబాద్ జిల్లాలో ఉన్న అధిక శాతం గిరిజనుల ప్రభుత్వ భూములను ప్రభుత్వ కార్యాలయాల పేరుతోనే మెడికల్ కాలేజ్ పేరుతో సర్వేనెంబర్ 551 లో సుమారు 70 ఎకరాల భూమిని మాజీ ప్రజా ప్రతినిధులు మరియు వారి బినామీల పేరుతో ఆక్రమించుకుని కబ్జా చేస్తున్నారు. ఈ భూముల విషయంలో గిరిజన లంబాడి ప్రజలు హైకోర్టు చుట్టూ తిరుగుతూ ఉన్న కూడా వారికి న్యాయం జరగడం లేదు. మహబూబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనగల పెట్రోల్ బంక్ మరియు దాని పక్కనే గల ప్రభుత్వ స్థలం అయిన సర్వేనెంబర్ 551 గల భూమిని అక్రమంగా ఆక్రమించుకుని 429 వేరే సర్వే నెంబర్ తో గృహ నిర్మాణ అనుమతులు పొంది అక్రమ ఇండ్ల నిర్మాణం నిర్మించుకుని 80 లక్షల నుండి కోటి రూపాయలకు అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, జిల్లా సర్వే అధికారులను సర్వే చేయాలని పదుల సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చినా కూడా ఇచ్చే కమీషన్లకు ఆశపడి సర్వే చేయడం లేదు. మహబూబాబాద్ మున్సిపాలిటీ అనంతరం రెవిన్యూ శివాలలోగల సర్వే నెంబర్ 163 వాటి బై-నెంబర్లలో స్మృతివనం కోసం కేటాయించిన దాదాపు 40 ఎకరాల భూమిని గత ప్రతినిధులు మరియు వారి బినామీలు కబ్జా చేసుకున్నారు. నెల్లికుదురు మండలం నరసింహులగూడెం శివారులో గల భూమి సర్వే నెంబర్ 172 లో సుమారు 70 ఎకరాల భూమిని అక్రమంగా చేసుకున్నారు. గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల అండదండలతోటి భూ-కబ్జాదారులు శనిగపురం రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 287 మరియు వాటి బై నంబర్లలో ఉన్నటువంటి సుమారు 40 ఎకరాల భూములను అటు మల్యాల శివారులో కొన్ని సంవత్సరాలు చూపిస్తూ ఆ తర్వాత మరల శనిగపురం శివారులో చూపించుకుంటూ ఆ 40 ఎకరాల భూములను గత ప్రభుత్వ ప్రతినిధులతో పాటు వారి బినామీలు ఆక్రమించుకుని ఈరోజు కోట్లకు పరిగెత్తుతున్నారు. సర్వేనెంబర్ 275, 278, 279 లలో భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన సుమారు 40 ఎకరాల వారసత్వ పట్టా భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటున్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కానీ మునిసిపాలిటీ డిపార్ట్మెంట్ వారు కానీ ఏమాత్రం స్పందించడం లేదు భూ కబ్జాదారులు చేసుకుందాం. భూములకు సంబంధించిన సర్వేనెంబర్ గల భూములు కోర్టు కేసులలో ఉండి కూడా వారికి గృహ నిర్మాణ అనుమతులు ఇస్తారు, కానీ అదే సర్వే నెంబర్లలో భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు మాత్రం గృహ నిర్మాణ అనుమతులు రద్దు చేస్తారు, భూ కబ్జా దారులకు ఒక న్యాయం, భూక్య శ్రీను కుటుంబ సభ్యులకు ఒక న్యాయం అని అన్నారు. ఆ మున్సిపాలిటీ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కూడా బాధితులకు న్యాయం జరగడం లేదు. మహబూబాద్ గిరిజన జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన ఉద్యోగులకు పట్ల జాతి వివక్ష చూపుతూ వారిని వీధుల నుండి తొలగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును సస్పెండ్ చేసి తొలగించిన గిరిజన ఉద్యోగులను తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు. మహబూబాద్ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలతో చేతులు కలుపుకొని వారు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి జిల్లాలో విద్యాభివృద్ధి చెందకుండా చేస్తున్నారు. బయ్యారం మండలం గందంపల్లిలో అక్షర పబ్లిక్ స్కూల్లో ఎటువంటి అనుభవం విద్యార్హత లేని ఉపాధ్యాయులతో పాఠశాలలను నడిపిస్తున్న సరైన తరగతి గదులు లేని పాఠశాలను నడిపిస్తూ ఎటువంటి పర్మిట్ లేని స్కూల్ బస్సులు వాహనాలు నడిపిస్తూ వేరే జిల్లా శ్రీ చైతన్య సూర్యాపేటకు చెందిన స్కూల్ బస్సులను అక్షర పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నడిపిస్తున్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో వండర్ కిడ్స్ తో పాటు అనేక అనుమతి లేని పాఠశాలలను గత ఐదు సంవత్సరాల నుండి నడిపిస్తున్న కూడా వారిచ్చే మామూళ్లకు ఆశపడి పర్యవేక్షణ చేయడం లేదు అని అన్నారు. డీఈఓ ను సస్పెండ్ చేస్తూ గిరిజన భూములను కబ్జా చేస్తున్న మాజీ ప్రజా ప్రజనులపై మరియు వారి బినామీలపై భూ ఆక్రమణదారులపై అట్రాసిటీ క్రిమినల్ కేసులు నమోదు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఉష అన్నకి వింత పత్రం అందించిన బానోత్ అనసూర్య, రాధా, పద్మ, మంగ, భూక్య శీను కుటుంబ సభ్యులు ఉన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్




నర్సంపేట(**గౌతమ్ న్యూస్ ):** అఖిలభారతి విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సంధర్భంగా వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ఇప్పుడు గద్దెనెక్కి విద్యార్థులను మోసం చేసింది అని అన్నారు.. ఈ రాష్ట్రంలో మద్యం శాఖకు మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖ కు మంత్రి లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటు అని, తాగుబోతులకు ఉన్న విలువ విద్యార్థులకు లేదు అని మద్యానికి ఉన్న విలువ విద్యకు లేదు అని ఎద్దేవా చేశారు,ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలనీ, ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలనీ, నిభందనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా వెంటనే భర్తీచేయాలని వెంటనే డీఈఓ, ఎంఈఓ అధికారులను నియమించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని అన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్నభోజనంలో జరుగుతున్న అవకతవకల పైన విచారణ జరిపించి నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన మరియు కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలనీ, మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలనీ మాట్లాడారు, మెగా డీఎస్సీ ద్వారా ఇరవై నాలుగు వేల పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ మరియు స్కావెంజర్లను నియమించాలి అలాగే విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితం సీట్లు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నాల శశి కుమార్, కార్యకర్తలు:- ఆది, జశ్వంత్, కార్తిక్, విక్కీ, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో రైస్ బ్యాగ్ చాలెంజ్ - 109 లో భాగంగా 25కేజీల రైస్ పంపిణీ కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్ ): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో దుర్గంపేట గ్రామం , ఆత్మకూరు మండలం , హనుమకొండ జిల్లాకు చెందిన గునిగంటి వీరస్వామి - జ్యోతి దంపతుల కుమారుడు " గునిగంటి భరత్ " పుట్టినరోజు సందర్భంగా గునిగంటి వీరస్వామి - జ్యోతి దంపతుల సహకారంతో అతిధి దివ్యంగుల ఆశ్రమం రెడ్డిపురం , హనుమకొండ లో ఉన్న చిన్నారులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ - 109 లో భాగంగా 25కేజీల రైస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గునిగంటి వీరస్వామి - జ్యోతి , గునిగంటి భరత్ , పగడాల. సుమన్, ముదురుకోలా రాజశేఖర్ , గొల్లపెల్లి వేణు , ఒడిదేలా మధుకర్ , కక్కెర్ల రాజు , మద్ది మహేష్ , సిలివేరు నరేష్ , సాలంద్ర పున్నంచారీ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ సిని తనిఖీ చేసిన కేంద్ర వైద్య బృందం




ఖానాపురం(గౌతమ్ న్యూస్ ): మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ వైద్యబృందం ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రాథమిక




ఆరోగ్య కేంద్రంలో అమలవుచున్న ఇమ్యునైజేషన్, మాతా శిశు సంరక్షణ, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, టిబి, లెప్రసీ ,కీటక జనిత వ్యాధుల నిర్మూలన వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు,మందుల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ గైకి, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ,డాక్టర్ తేజ్ కిరణ్ రెడ్డి ,ఎన్ సీడీ కన్సల్టెంట్డాక్టర్ గోపాల్ రావు డిప్యూటీ డిఎంఅండ్ హెచ్వో ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జ్యోతి ,పల్లె డాక్టర్లు డాక్టర్ రుచిత, డాక్టర్ కల్పన ,డాక్టర్ రాకేష్ ,డాక్టర్ సతీష్ ,డాక్టర్ సునీత సీహెచ్ ఓ శ్యామ్ ,అర్చన డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ రేవూరి ప్రకాష్ రెడ్డి ,ఎన్ సీడీ కోఆర్డినేటర్ ,హెల్త్ స్టాప్ స్టాఫ్ నర్స్ మంగమ్మ ,సూపర్ వైజర్లు రామలింగయ్య, దేవిక ,ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ ,హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్ ,రాంప్రసాద్ రెడ్డి ఏఎన్ ఎం లుసునీత,జ్యోతి,ప్రతిభ,జ్యోతి,భార్గవిలు పాల్గొన్నారు.

## వచ్చే వారం నుంచి తెలంగాణలో భారీ వర్షాలు..



వచ్చే వారం నుంచి తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు ఎండలు ఉంటాయని పేర్కొంది. కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే 2-4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. రాష్ట్రంలో తీవ్రమైన ఉక్కపోత.. వేడిమి వాతావరణం ఉంటుందని తెలిపింది. వచ్చే వారం నుంచి తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిసినా ఒక్క చోటే కురవడం మరో చోట వర్షం కురవకపోవడం ప్రజలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బుదులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురుస్తాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలువురు రైతులు వరిసాగు చేశారు. కానీ వర్షం కురిస్తేనే మొక్కలు నాటే అవకాశం ఉంది. వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. రేపు, ఎల్లుండి తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. మరోవైపు ఇండో-జర్మన్ నిపుణులు కూడా తెలంగాణ వాతావరణాన్ని పరిశోధించారు. వారి అంచనా ప్రకారం తెలంగాణలో జూన్ 21, 22 తేదీల్లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తాయని ప్రకటించగా.. జూన్ 21న తూర్పు తెలంగాణ, 22న ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని నిపుణులు ప్రకటించారు. ఈసారి తక్కువ వర్షపాతం నమోదైంది. ఇండో-జర్మన్ నిపుణుల బృందం దేశంలో రుతుపవనాల ప్రవేశాన్ని, వాటి వల్ల కురిసే వర్షపాతాన్ని అధ్యయనం చేసింది. దాదాపు పదేళ్లపాటు పరిశోధనలు చేసి భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణలో మారుతున్న వాతావరణ పరిస్థితులను వివరించారు. మరోవైపు సూపర్ నినో క్రమంగా బలహీనపడుతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. 2023 జూన్లో ప్రారంభమైన 'ఎల్‌నినో' ప్రభావం మే 2024 వరకు గత సంవత్సరంలో ప్రపంచ దేశాలకు ఎన్నడూ చూడని వేడిని పరిచయం చేసిందని వివరించింది. ప్రస్తుతం పరిస్థితి తటస్థంగా ఉంది. ఎల్‌నినో వస్తే ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు కురుస్తాయని చెబుతున్నారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన టీజీ భరత్..
## స్పెషల్ స్టేటస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు..



సచివాలయంలో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు టీజీ భరత్.. మొదట సచివాలయంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు అధికారులు.. 4వ బ్లాక్ లోని తన ఛాంబర్ లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన.. ఆ తర్వాత బాధ్యతలు స్వీకరించారు.. ఇక, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏపీ స్పెషల్ స్టేటస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ప్రస్తుతం స్పెషల్ స్టేటస్ కోల్డ్ స్టోరేజ్‌లో ఉందని పేర్కొన్నారు.. అయితే, స్పెషల్ స్టేటస్ కు ప్రత్యామ్నాయంగా గుజరాత్ తరహా గిఫ్ట్ సిటీ ఏపీలో నిర్మాణం చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరనున్నట్టు వెల్లడించారు.. మరోవైపు, నాకు మంత్రిగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.. రాష్ట్రంలో పరిశ్రమలు, అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. ఇక, గుజరాత్ ను రోల్ మోడల్ గా తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు మంత్రి టీజీ భరత్.. గతంలో లా మాయా బజార్ సమాచారం ఉండదన్న ఆయన.. రాయితీలు అందక పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అయితే, పరిశ్రమలకు అందాల్సిన రాయితీలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాను అన్నారు. రాష్ట్రంలో భారీ పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానన్న ఆయన.. ఒక్క ప్రాంతం అభివృద్ధిమాత్రమే కాదు.. రాష్ట్రం మొత్తం అభివృద్ధి చేస్తాం అన్నారు. స్నేహ పూర్వక వాతావరణంలో అద్భుతాలు చేయాలన్న ఆలోచనతో ఉన్నామని వెల్లడించారు. మరోవైపు.. మన రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు పక్కకు వెళ్లి పోయాయి.. 2019 నుండి 2024 వరకు పెట్టుబడులు ప్రకటనల వరకే పరిమితం అయ్యాయని దుయ్యబట్టారు.. అలా ఎందుకు జరిగిందో కూడా చూడాలన్నారు మంత్రి టీజీ భరత్.

## పహానీ లో తాత, తండ్రి, అమ్మ ల పేరు పైన భూమి ఉన్నవారికి ప్రభుత్వం శుభవార్త

హైదరాబాద్(గౌతమ్ న్యూస్ ): రాష్ట్ర రెవెన్యూ మంత్రి రాష్ట్ర రైతులందరికీ తీపి వార్త అందించారు, నేటికీ రాష్ట్ర రైతులు తమ తల్లిదండ్రులు లేదా తాతల పేరు మీద పహాణీ భూములను విక్రయిస్తున్నారని, అలాంటి రైతులు ఒక మార్గం ప్రకటించారు. చాలా సులభంగా వారి పేరు మీద పహానీ పొందండి.మా భూమికి సంబంధించిన దస్తావేజు తల్లిదండ్రులు లేదా తాతయ్యల పేరు మీద ఉండి, దానిని మా పేరుకు బదిలీ చేయడానికి (కాడాస్ట్రల్ ట్రాన్స్‌ఫర్) పత్రాలు లేకుంటే లేదా ఆస్తికి సంబంధించిన వ్యక్తి మరణిస్తే, దానిని మా పేరుకు ఎలా బదిలీ చేస్తారు? వివరాలు తెలుసుకోండి.

### రైతులకు ప్రభుత్వం నుంచి బంపర్ సహకారం

రైతులందరికీ కర్ణాటక రెవెన్యూ మంత్రి కృష్ణభైరగౌడ బంపర్ గిఫ్ట్ ఇచ్చారు. రైతు భూమి గుండా గోవులు వెళ్లే రోడ్డు, నీటి కాపలా, వాగు, కంచె, భూమిలో ఉన్న చెట్లు నా భూమికి వస్తాయని, ఇది నా వాటా అని రైతులు గొడవకు దిగిన సందర్భాలు అనేకం. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రైతులందరి భూ పత్రాల ధ్రువీకరణ పత్రాలను డిజిటలైజేషన్ చేయాలని రెవెన్యూ మంత్రి నిర్ణయించారు.

### భూ సర్వే ఇక నుంచి డిజిటల్ రూపంలో ఉంటుంది

భూమి విరాళం, కొనుగోలు, విభజన రూపంలో లేదా పౌతి ఖాతాలో వారసత్వం రూపంలో ఒక రైతు నుండి మరొకరికి ఆస్తి మార్పు ఉంది. ఇంతకుముందు ఈ సమాచారం అంతా పేపర్ రూపంలోనే ఉంచారు కానీ ఎవరికి ఎంత భూమి ఇస్తారనేది కచ్చితంగా పేర్కొనలేదు. అందుకే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాడాస్ట్రల్ రిజిస్టర్‌ను డిజిటలైజ్ చేయాలని నిర్ణయించింది.

### ఈ పత్రంతో పహానీని సులభంగా బదిలీ చేయండి!

భూమి యజమాని తన భూమికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని మొబైల్ ఫోన్‌లో తెలుసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఒక సేవను అందిస్తోంది. తద్వారా రైతుల భూముల సమాచారం, కొలతలను డిజిటల్ రూపంలో స్కాన్ చేసి భద్రపరచాలని రెవెన్యూ శాఖ యోచిస్తోందని, ఈ ప్రక్రియను 2024 నాటికి పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

ఇక నుంచి రాష్ట్రంలోని రైతులందరి భూముల సమాచారం డిజిటల్ రూపంలో అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ పనిని అమలు చేశామని, రైతుల భూములను డిజిటల్‌గా స్కాన్ చేసి పత్రాల సేకరణ జరుగుతుందన్నారు. రైతులు తమ మొబైల్‌లో భూమికి సంబంధించిన అన్ని వివరాలను తెలుసుకునేలా మరియు పహాణీ మీ తండ్రి లేదా తాత పేరు మీద ఉంది, వారు మరణిస్తే మరణ ధృవీకరణ పత్రాన్ని అందించడం ద్వారా సులభంగా మీ పేరుకు బదిలీ చేయవచ్చు.

## టీవీ5 రజనీకాంత్ కు ఇన్ కమ్ ట్యాక్స్ నోటీసులు

హైదరాబాద్ ,(గౌతమ్ న్యూస్ ): ఇన్నాళ్లు అటు తెలంగాణలో కేటీఆర్ నుంచి ఇటు ఏపీలో జగన్ నుంచి అడ్డంగా దోచుకున్న రజినీకాంత్ కు ఐటీ శాఖ నోటీసులు పంపింది..కోట్లు సంపాదించి దేశంలోనే అత్యంత ధనిక జర్నలిస్టుగా రికార్డుల్లోకి ఎక్కిన రజినీకాంత్ ఇన్ కమ్ ట్యాక్స్ ఎగ్గొట్టినందుకు నోటీసులు పంపారు.. ఇటీవల ఢిల్లీలో ఉన్న కూతుర్ని కలిసేందుకు స్పెషల్ ఫ్లైట్ బుక్ చేసుకుని వెళ్లిన నేపథ్యంలో దానికి సంబంధించిన ఆధారాలు ఇన్ కమ్ ట్యాక్స్ కు పంపారు గుర్తు తెలిని వ్యక్తులు..వైసీపీ ముఖ్యనేత బంధువుకు చెందిన ఎయిర్ లైన్స్ సంస్థ ద్వారా స్పెషల్ ఫ్లైట్ తన వ్యాపార భాగస్వామి నాయుడు అనే వ్యక్తి ద్వారా బుక్ చేసినట్టుగా అందుకు సంబంధించిన ఆధారాలు ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులకు దొరికాయి.. ఒక సాధారణ ప్రైవేట్ ఉద్యోగి స్పెషల్ ఫ్లైట్ బుక్ చేయడం అనేది ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది.. మరోవైపు ఇటీవలే ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లో 11కోట్లతో కొనుగోలు చేసిన అత్యంత ఖరీదైన ఫ్లాట్, మోకిలాలో 8కోట్లతో కొన్న విల్లా, మియాపూర్ లో కొన్న త్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ వీటన్నింటిపైనా ఆరా తీస్తున్నారు ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులు.. వీటితో పాటు బెంగళూరులో రజినీకాంత్ కు సంబంధించిన ప్రీమియర్ రియల్ ఎస్టేట్ కంపెనీపైనా ఇటీవలే ఇన్ కమ్ ట్యాక్స్ దాడులు జరిగాయి.. నెల్లూరు చెందిన కిషోర్ అనే వ్యక్తితో కలిసి గత ఎనిమిదేళ్లుగా ప్రీమియర్ ఇన్ ఫ్రా కంపెనీని నడుపుతున్న రజినీకాంత్.. ఈ సంస్థ బెంగళూరు శివార్లలో అనేక వెంచర్లు వేసింది. అయితే కంపెనీలో ఎక్కడా తన పేరు రాకుండా బినామీలతో నడుపుతున్నాడు రజినీకాంత్.. అటు అమరావతిలో చంద్రబాబు మళ్లీ సీఎం కావడంతో రజినీకాంత్ భూముల రేట్లు అమాంతం పెరిగాయి.. గతంలో అమరావతిలోని కృష్ణాయపాలెంలో కొనుగోలు చేసిన 18ఎకరాల భూమికి సంబంధించి సీఆర్డీయే నుంచి తిరిగి రావాల్సిన ప్లాట్లకు ఇటీవలే దరఖాస్తు చేసుకున్నాడు..అక్కడ అసలు విషయం బయటపడింది. సీఆర్డీయే నుంచి సమాచారం ఇన్ కమ్ ట్యాక్స్ అధికారులకు చేరినట్టుగా తెలుస్తోంది.. హైదరాబాద్ రోడ్ నంబర్ 36లో నడుస్తున్న పబ్బులోనూ రజినీకాంత్ కు వాటా ఉంది..జగన్ ప్రభుత్వం దిగిపోయేముందు ఏపీ మంత్రితో కలిసి వైజాగ్ లో మరో పబ్బు స్టార్ట్ చేశాడు..అటు వైసీపీ ప్రభుత్వం నుంచి అందిన కోట్లాదిరూపాయలను క్యాష్ రూపంలోనే తీసుకుని ఆ డబ్బు మొత్తాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టాడు రజినీకాంత్..మరోవైపు వైసీపీ డిజిటల్ మీడియా ఇన్ చార్జ్ సజ్జలభార్గవ్ రెడ్డితో కలిసి భారీ కుంభకోణానికి పాల్పడినట్టు తెలుస్తోంది.. హైదరాబాద్ లో ఉన్న అన్ని డిజిటల్ ఫ్లాట్ ఫాంలను వైసీపీకి అనుకూలంగా పని చేసేలా కాంటాక్ట్ కుదుర్చింది రజినీకాంత్.. అయితే ఆ డిజిటల్ ఛానెల్స్, పత్రికలన్నింటికీ పేమెంట్ ఇంకా పెండింగ్ ఉంది. పార్టీ ఓడిపోయింది కాబట్టి పెండింగ్ ఎమౌంట్ ఏదీ ఇప్పించలేనంటూ చేతులెత్తేశాడు రజినీకాంత్.. అటు సజ్జల భార్గవ్ రెడ్డి అటు ఐప్యాక్ సిబ్బందికి,సోషల్ మీడియా సిబ్బందికి ఇవ్వాల్సిన పేమెంట్ మొత్తం ఆపేశాడు రజినీకాంత్, సజ్జల భార్గవ్ రెడ్డి కలిసి తమకు ఇవ్వాల్సిన డబ్బులన్నీ కాజేశారని డిజిటల్ ఛానెల్స్ వాళ్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు అటు తెలంగాణ ఎన్నికల్లో ఇటు ఏపీ ఎన్నికల్లో పొలిటికల్ లీడర్ల ఇంటర్వ్యూల పేరుతో భారీ మొత్తంలో వసూలు చేశాడు రజినీకాంత్..

ఒక్కో లీడర్ నుంచి పదిలక్షల నుంచి పాతికలక్షల వరకూ మొత్తం మీద రెండు రాష్ట్రాల్లో కోట్లాదిరూపాయలు వసూలు చేశాడు. వాస్తవానికి ఛానెల్ మార్కెటింగ్ టీమ్ తరఫున రావాల్సిన యాడ్ రెవెన్యూ అంతా ఇలా తానే లీడర్లతో డైరెక్టుగా మాట్లాడి మొత్తం నొక్కేశాడు. ఇందుకు తన బినామీ అయిన ధర్మారెడ్డి అనే వ్యక్తి చేతుల మీదుగా జరిగాయి. ధర్మా రెడ్డి, రజినీకాంత్ ఇద్దరూ కలిసి కాజేసిన మొత్తం మీద అటు మైహోమ్ యాజమాన్యం కూడా విచారణ జరుపుతోంది.. కంపెనీకి యాడ్ రెవెన్యూ ఎందుకు రాలేదని మార్కెటింగ్ హెడ్ విచారణ జరిపితే ఈ వ్యవహారం మొత్తం బయట పడడంతో ఈ విషయాన్ని మేనేజ్మెంట్ కు చెప్పడంతో రజినీ మెడకు చుట్టుకుందట. మొత్తం మీద ఒక్క వైసీపీ పార్టీ అధికారంలో కోల్పోవడంతో రజినీకాంత్ కు కష్టాలు చుట్టుముట్టాయి.

## ఎన్ని మీడియాలు వచ్చినా పత్రికా సామ్రాజ్యానికి ఎదురు లేదు

### మంచి సమాజాన్ని నిర్మించడానికి జర్నలిస్టులు పాటుపడాలి
### జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికే నష్టం
### టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం (గౌతమ్ న్యూస్ ): సమాజంలో టీవీలు, సోషల్ మీడియా లాంటివి ఎన్ని వచ్చినా కూడా పత్రికా సామ్రాజ్యానికి ఎదురులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. సమాజంలో ఎన్ని ఆటుపోట్లు, నిర్బంధాలు ఎదురైనా ధైర్యం, నిబద్ధత, నిజాయితీతో పని చేస్తే తప్ప ఈ సమాజంలో మొనగాడ లేరని ఆయన అన్నారు. జర్నలిజం అనే వృత్తి కత్తి మీద సాము లాంటిదని అన్నారు. అన్నింటికీ ఎదుటి పనిచేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్వలాభం కోసం, స్వార్థం కోసం ఈ వృత్తినే దుర్వినియోగం చేయొద్దని సూచించారు. గౌరవం పెంచుకునేలా పనిచేయాలని అన్నారు. బాగా ఎదిగిన వారిని చూసి కురుకులు పరుగులు తీస్తూ, కంగారుపడుతూ ఉండవద్దని, వారిపట్ల అసూయ పడవద్దని అన్నారు. జర్నలిస్టులో నిర్వహించే పాత్ర బృహత్తరమైనదని అన్నారు. ఒక డాక్టర్ తప్పు చేస్తే రోగి మరణిస్తారని, ఒక ఇంజనీర్ తప్పు చేస్తే ప్రాజెక్టు దెబ్బతింటుందని, జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికి నష్టం కలుగుతుందని అన్నారు. ప్రజలను చైతన్య పరిచే శక్తి జర్నలిస్టులకే ఉందని పేర్కొన్నారు. పత్రిక యాజమాన్యాలు, మీడియా యాజమాన్యాల నుంచి తమకు కొత్త ఇల్లు ఉన్నా కూడా సమాజ పితాని దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయలన్నారు. జర్నలిస్టులకు నైతికత, నిబద్ధత, స్వీయ నియంత్రణ కలిగి ఉండాలన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో పత్రికలదే కీలకపాత్ర అని, పత్రికల్లో వచ్చే వార్తలు కథనాలను చూసే ఉద్యమాలు నడిచాయని గుర్తు చేశారు. ఇప్పుడు పత్రిక, మీడియా రంగం సాంకేతికను అందిపుచ్చుకుందన్నారు. ఒకప్పుడు పత్రికలు, ఆ తరువాత టీవీలు, ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారము నమ్మదగినది కాదని, టీవీలు చూస్తున్నారని, ఆ సమాచారం నిజామా, కాదా అని పూర్తిగా నిర్ధారించుకునేందుకు తెల్లవారి పత్రికలను చదువుతున్నారని అన్నారు. పత్రిక సామ్రాజ్యానికి ఎదురులేదని అన్నారు. ఇక్కడ ఏ సంఘటన జరిగినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, కరోనా వచ్చినా ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తారని అన్నారు. ఆయా కార్యక్రమాలను మొట్టమొదటిసారిగా తామే కవర్ చేయాలనే తపనతో, పోలీసులు తమను నెట్టివేసినా చొచ్చుకుని వెళ్లి వార్తలను కవర్ చేస్తారని అన్నారు. మీ శ్రమ వృధాగా పోదని ఆయన అన్నారు. మీకున్న పాదన తను మర్చిపోకుండా ఒత్తిళ్ళకు గుడి కాకుండా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి చైర్మన్, ఐజేయు అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు సెక్రటరీ జనరల్, మాజీ సెక్రటరీ జనరల్ దేవులపల్లి అమర్, రాష్ట్ర శాఖ అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి, కె విరహత్ అలీ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జాతీయ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.


## 'ఈవీఎం' వివాదం.. జోరందుకున్న చర్చ

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం) సేఫా.. వాటిలో పడిన ఓటు భద్రమేన్నా.. ఈవీఎంలను హ్యాక్ చేసి మెజారిటీ ప్రజలిచ్చిన తీర్పును మార్చొచ్చా.. ప్రస్తుతం ఈ ప్రశ్నలపైనే మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నిపుణుల నుంచి సామాన్యుల దాకా ఈవీఎంల వాడకంపై ఎవరి అభిప్రాయాలు వారు చెబుతున్నారు. ఇటీవల కొందరు పాపులర్ టెక్నాలజీ నిపుణులే ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తుండటంతో ఈవీఎంలపై అనుమానాలకు శాస్త్రీయ నివృత్తి అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా అధినేత ఈలాన్ మస్క్ అయితే ఈవీఎంల వాడకానికి పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టాలని ట్వీట్ చేసి సంచలనానికి తెర తీశారు. మస్క్ ఈ తరహా అభిప్రాయం వెలిబుచ్చిన సమయానికే మహారాష్ట్రలోని ముంబై నార్త్‌వెస్ట్ నియోజకవర్గంలో ఓటీపీ ద్వారా ఈవీఎంను తెరిచారన్న వివాదం వెలుగులోకివచ్చింది. దీంతో ఈవీఎంల భద్రతపై చర్చ జోరందుకుంది. భారత్‌కు చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేధావి శ్యామ్ పిట్రోడా కూడా ఈవీఎంలను హ్యాక్ చేయడం అసాధ్యమేమీ కాదన్నారు. వీరే కాక తాజాగా సైబర్ లా నిపుణుడు, ప్రముఖ న్యాయవాది పవన్ దుగ్గల్ కూడా ఇంచు మించు ఇదే చెప్పారు. ఈవీఎంలను హ్యాక్ చేసేందుకు ఛాన్సు లేకపోలేదని ఆయన అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చా.. అనే సమాధానం లేని ప్రశ్న మళ్లీ అందరి మెదళ్లను తొలుస్తోంది.

### అసలు మస్క్ ఏమన్నారు.. సందర్భమేంటి..

ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను తొలగించడంతో హ్యాకింగ్‌ను నివారించొచ్చని టెస్లా అధినేత మస్క్ ఇటీవల సూచించారు. అమెరికా నియంత్రణలో ఉన్న ప్యూర్టో రికోలో ఇటీవల నిర్వహించిన అధ్యక్ష ప్రైమరీ ఎన్నికల్లో అవకతవకలు చోటు చేసుకొన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మనం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తొలగించాలి. వీటిని వ్యక్తులు లేదా ఏఐ సాయంతో హ్యాక్ చేసే ప్రమాదం ఉంది. ఇది దేశానికి నష్టాన్ని కలిగిస్తుంది'అని మస్క్ ఎక్స్(ట్విటర్)లో పోస్ట్ చేశారు.

### మస్క్‌కు మాజీ ఐటీ మంత్రి కౌంటర్‌లో వాస్తవమెంత..




మస్క్ ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేసిన వెంటనే ఎక్స్‌లో మాజీ కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. భారత్‌లో వాడే ఈవీఎంలు అమెరికాలో వాడే తరహావి కావు. ఇక్కడి ఈవీఎంలు కంప్యూటర్ ప్లాట్‌ఫాం మీద తయారు చేయలేదు. వాటికి బయటి నుంచి ఎలాంటి నెట్‌వర్క్‌తో అనుసంధానించే అవకాశమే లేదు. రీ ప్రోగ్రామింగ్ కూడా వీలు లేదు. ఇలాంటి పరికరాలను హహ్యాక్ చేయడం కుదరదు. కావాలంటే ప్రపంచ దేశాలు భారత ఈవీఎంలను వారి ఎన్నికల్లో వాడుకోవచ్చు'అని సూచించారు. రాజీవ్ చంద్రశేఖర్ లాజిక్ కరక్టేనా.. సైబర్ లా నిపుణుడు పవన్ దుగ్గల్ ఏమన్నారు.. 'ఒక కంప్యూటర్‌కు బయటి నుంచి ఎలాంటి నెట్‌వర్క్‌తో అనుసంధానం లేనపుడు హ్యాక్ చేయడం కష్టమే కావచ్చు. అయితే ఎలాంటి వ్యవస్థనైనా ఏమార్చి దానిలో జోక్యం చేసుకునే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నా. నిజానికి భారత్‌లో వాడుతున్న ఈవీఎంలకు సైబర్ సెక్యూరిటీ పరంగా ఎలాంటి రక్షణ ఉందనేది మనకెవరికీ తెలియదు. భారత్‌లో అసలు సైబర్ భద్రతకు సంబంధించి పక్కా చట్టమే ఇప్పటివరకు లేదు. 'ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు సంబంధించి ఈవీఎంలు %ఖూా% 27001 ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనేది నిపుణులు తేల్చాలి. ఈవీఎంల భద్రతకు ఎలాంటి సైబర్ సెక్యూరిటీ ప్రోటోకాల్‌ను వాడుతున్నారనేది ఇప్పటివరకు బహిర్గతమవలేదు. ఎవరికీ తెలియదు'అని సైబర్ లా నిపుణులు, ప్రముఖ న్యాయవాది పవన్‌దుగ్గల్ వ్యాఖ్యానించారు.

### శ్యామ్ పిట్రోడా అనుమానాలేంటి..?

ఈవీఎంలపై టెక్నాలజీ నిపుణుడు శ్యామ్ పిట్రోడా కుండ బద్దలు కొట్టారు. ఈవీఎంలను హ్యాక్ చేయడం సాధ్యమేనని తేల్చి చెప్పారు. 'ఎలక్ట్రానిక్స్, ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల మీద సమారు అరవై ఏళ్ల పాటు నేను పనిచేశాను. ఈవీఎం యంత్రాల వ్యవస్థనూ క్షుణ్ణంగా అధ్యయనం చేశాను. ఈవీఎంలను హ్యాక్ చేయడం సాధ్యమే. దీని వల్ల ఫలితాలు తామరుమారవుతాయి. ఈవీఎంల కంటే పాత బ్యాలెట్ పేపర్ విధానమే చాలా ఉత్తమమైంది. ఇందులో అయితే ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవకతవకలు జరగవు. బ్యాలెట్ విధానాన్నే ఎన్నికల్లో అనుసరించాలి. కొంత మంది చెబుతున్నట్లు ఈవీఎంలు కేవలం స్టాండలోన్ పరికాలే కాదు. వాటికి వీవీప్యాట్ వ్యవస్థ అమర్చి ఉంటుంది. ఇంతేగాక వీటిని తయారు చేసే క్రమంలో, రవాణా చేసే సందర్భాల్లో ఏమైనా జరిగేందుకు అవకాశం ఉంటుంది'అన్నారు.

### బ్యాలెట్ పేపరే పరిష్కారమా..

ఈవీఎంలపై ఇంతమంది ఇన్ని అభిప్రాయాలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నపుడు ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ వాడితేనే బెటరని సామాన్యులతో పాటు పార్టీల అధినేతలు సూచిస్తున్నారు. ఈవీఎంలు వాడకంలో అయ్యే ఖర్చుతో పోలిస్తే బ్యాలెట్ విధానంలో ఖర్చు కొద్దిగా పెరిగినప్పటికీ, ఎన్నికల ప్రక్రియ కొంత ఆలస్యమైనప్పటికీ ఓటర్లకు ప్రజాస్వామ్యంపై పూర్తి నమ్మకం కలగాలంటే బ్యాలెట్ పేపరే బెస్ట్ అన్న వాదన వినిపిస్తోంది.

# టాప్‌లోనే సూర్యకుమార్ యాదవ్




అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) విడుదల చేసిన తాజా టి20 బ్యాటర్ల జాబితాలో టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఐసిసి టి20 ర్యాకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. బ్యాటర్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్ నెంబర్‌వన్ స్థానంలో ఉన్నాడు. ఫిల్ సాల్ట్, బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ రెండు, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకొని ఐదో ర్యాంక్‌కు చేరుకోగా, వెస్టిండీస్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నికోలస్ పూరన్ 11వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. వెస్టిండీస్‌కు చెందిన షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ 43 స్థానాలు ఎగబాకి ఏకంగా 42వ స్థానానికి చేరాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో ఆఫ్ఘన్ ఆటగాడు మహ్మద్ నబీని అధిగమించి ఆస్ట్రేలియాకు చెందిన స్టోయినిస్ నెంబర్ వన్ ఆల్ రౌండ్‌గా నిలిచాడు. టి20 ప్రపంచకప్‌లో స్టోయినిస్ ఆరు వికెట్లు తీయడమే కాకుండా బ్యాట్‌తోనూ రాణించడంతో అతడు అగ్రస్థానానికి చేరడానికి దోహదపడింది. ఇక మహ్మద్ నబీ మూడు స్థానాలు కోల్పోయి నాలుగో స్థానానికి పడిపోగా.. శ్రీలంక కెప్టెన్ వనిందు హసరంగ రెండో స్థానంలో, బంగ్లాదేశ్ వెటరన్ షకీబ్ అల్ హసన్ మూడో స్థానంలో ఉన్నారు. జింబాబ్వే ఆల్ రౌండర్ సికందర్ రజా ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు. మూడు మ్యాచ్‌ల్లో అద్భుతమైన బౌలింగ్‌తో పాండ్యా ఒక ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. టాప్-10 ఆల్‌రౌండర్లలో కేవలం టీమిండియా నుంచి కేవలం పాండ్యాకే చోటు దక్కింది. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్‌కు చెందిన ఆదిల్ రషీద్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. వెస్టిండిస్ లెఫ్టార్మ్ స్పిన్నర్ అఖిల్ హుస్సేన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఏకంగా ఆరుస్థానాలను మెరుగుపరుచుకొని రెండో స్థానానికి చేరాడు. శ్రీలంకకు చెందిన వనిందు హసరంగ మూడో స్థానంలో ఉండగా.. ఆఫ్ఘన్ బౌలర్ రషీద్ ఖాన్ నాలుగో స్థానంలోకి చేరాడు. దక్షిణాఫ్రికా బౌలర్ అన్రిచ్ నోర్ట్జే ఐదోస్థానం, ఆఫ్ఘన్ బౌలర్ ఫజల్హాక్ ఫారూఖీ ఆరోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇక భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు.

## ఉప్పల్ పిచ్‌లా అన్నీ ఎందుకు ఉంటాయి




టీ20 వరల్డ్ కప్‌లో సునాయాసంగా సూపర్-8కు చేరుకున్న భారత్ ఇవాళ అఫ్ఘానిస్థాన్‌తో తలపడనుంది. బార్డబోస్ వేదికగా జరిగే ఈ పోరులో గెలిచి రెండో దశను ఘనంగా ఆరంభించాలని టీమిండియా పట్టుదలతో బరిలోకి దిగుతుంది. అయితే తుదిజట్టు మార్పులు, బార్డబోస్ వికెట్ పరిస్థితుల గురించి భారత జట్టు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ మాట్లాడాడు. యూఎస్‌ఏలో స్లో పిచ్‌లపై వచ్చిన విమర్శల గురించి కూడా ద్రవిడ్ స్పందించాడు. "పరిస్థితులకు తగ్గట్లుగా మారే ఆటనే క్రికెట్. మన నైపుణ్యాలు, ప్రదర్శనపై పిచ్ తీవ్ర ప్రభావం చూపిస్తుంటుంది. క్రీడల్లో క్రికెట్‌కు ఇది ఓ ప్రత్యేకం. మ్యాచ్‌పై పిచ్ ఎంతో ఎఫెక్ట్ ఉంటుంది. అమెరికాలోని న్యూయార్క్‌లో ఈ పరిస్థితిని మనం చూశాం. హైదరాబాద్‌లోని వికెట్‌లా అన్నీ ఉండవు కదా! అలాగే అన్నీ పిచ్ ఒకే తరహాలో ఎందుకు ఉంటాయి? పిచ్‌లు ఇలా భిన్నంగా ఉండటం మనం గర్వించదగ్గ విషయమే. పరిస్థితులకు తగ్గట్లుగా చురుకుగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది" అని ద్రవిడ్ అన్నాడు. ఐపీఎల్‌లో ఉప్పల్ స్టేడియంలో రికార్డు స్కోర్లు నమోదైన విషయం తెలిసిందే. ఉప్పల్ ఫ్లాట్ వికెట్‌పై ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించి భారీ స్కోర్లు సాధించారు. మరోవైపు న్యూయార్క్‌లోని నాసా కౌంటీ క్రికెట్ స్టేడియంలోని పిచ్‌లు స్లోగా ఉన్నాయి. ఈ మందకొడి పిచ్‌లపై బ్యాటర్లు బంతికో పరుగు తీయడానికి తీవ్రంగా శ్రమించారు. 120ం అయితే భారీ స్కోరు అనేలా పరిస్థితి మారిపోయింది. కాగా, టీ20 వరల్డ్ కప్‌లో భారత్ అన్ని మ్యాచ్‌లు స్థానిక కాలమాన ప్రకారం ఉదయం 10.30 నుంచే ఆడుతోంది. భారత అభిమానులు రాత్రి వేళలో ఇక్కడ మ్యాచ్‌ను వీక్షించడానికి మ్యాచ్‌లను అలా నిర్వహిస్తున్నారు. దీనిపై రాహుల్ ద్రవిడ్ స్పందిస్తూ.. సూర్యుని వెలుతురులో ఆడటం వల్ల తమ జట్టుకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పాడు. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ గురించి మాట్లాడుతూ.. భారత ఓపెనర్లగా రోహిత్-కోహ్లి మినహా మిగిలిన బ్యాటింగ్ ఆర్డర్ పరిస్థితిని బట్టి మారుతుందని తెలిపాడు. ఐపీఎల్‌లో ఓపెనర్‌గా సత్తాచాటిన కోహ్లి ప్రపంచకప్‌లో 1, 4, 0తో నిరాశపరిచిన విషయం తెలిసిందే.


## ఆ తప్పిదమే మా కొంపముంచింది- అమెరికా కెప్టెన్

టీ20 వరల్డ్ కప్‌లో సూపర్-8 మ్యాచ్‌లు ఆసక్తికరంగా ప్రారంభమయ్యాయి. ఆంటిగ్వా వేదికగా బుధవారం అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 18 పరుగుల తేడాతో విజయం సాధించింది. గ్రూప్-2లో ఘనంగా బోణీ కొట్టింది. అయితే సౌతాఫ్రికాకు విజయం అంత ఈజీగా దక్కలేదు. అండర్‌డాగ్స్‌లా బరిలోకి దిగిన యూఎస్‌ఏ సఫారీసేనను భయపెట్టింది. ఓ దశలో గెలుపు దిశగా దూసుకెళ్లింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు




వికెట్లకు 194 పరుగులు చేసింది. డికాక్ (74బీ 40 బంతుల్లో, 7 ఫోర్లు, 5 సిక్సర్లు) అర్ధశతకంతో సత్తాచాటాడు. మార్క్‌రమ్ (46బీ 32 బంతుల్లో, 4 ఫోర్లు, ఒక సిక్సర్), హెన్రిచ్ క్లాసెన్ (36 నాటౌట్‌బీ 22 బంతుల్లో, 3 సిక్సర్లు) ఆకట్టుకున్నారు. సౌరభ్ నేత్రావల్కర్ (2/21), హర్మీత్ సింగ్ (2/24) చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనలో అమెరికా 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. ఆండ్రిస్ గౌస్ (80 నాటౌట్‌బీ 47 బంతుల్లో, 5 ఫోర్లు, 5 సిక్సర్లు) పోరాడాడు. హర్మీత్ సింగ్ (38బీ 22 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. రబాడ (3/18) మూడు వికెట్లతో సత్తాచాటాడు. యూఎస్‌ఏ విజయానికి చివరి మూడు ఓవర్లలో 50 పరుగులు అవసరమవ్వగా..గౌస్, హర్మీత్ సిక్సర్లతో హోరెత్తించారు. దీంతో గెలుపు సమీకరణం ఆఖరి 12 బంతుల్లో 28 పరుగులుగా మారింది. కానీ రబాడ 19వ ఓవర్‌లో హర్మీత్‌ను ఔట్ చేసి రెండు పరుగులే ఇవ్వడంతో అమెరికా ఆశలు ఆవిరయ్యాయి. కాగా, మ్యాచ్ అనంతరం ఓటమికి గల కారణాలను అమెరికా కెప్టెన్ ఆరోన్ జోన్స్ వివరించాడు. క్రమశిక్షణలేమి బౌలింగ్ తమ కొంపముంచిందని అన్నాడు. "విజయానికి దగ్గరగా వచ్చి ఓడితే ఆ బాధ ఎంతో కష్టంగా ఉంది. ఈ మ్యాచ్‌లో కొన్నిసార్లు మా బౌలింగ్‌లో క్రమశిక్షణ లోపించింది. మేం మరింత మెరుగ్గా బౌలింగ్ చేయాల్సింది. ఒక్కసారి మేం మంచి క్రికెట్ ఆడితే ప్రపంచంలో ఏ జట్టును అయినా ఓడించగలం. వచ్చే మ్యాచ్‌లో బలంగా తిరిగొస్తాం" అని ఆరోన్ జోన్స్ అన్నాడు.

## గంభీర్ ఆగమనం.. ఆ ఆటగాళ్లకు హెచ్చరికే




ఇంటర్నెట్ డెస్క్: టీమ్‌ఇండియా కొత్త హెడ్ కోచ్‌గా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ ఎంపిక కావడం ఖాయంగా కనిపిస్తోంది. రెండో రౌండ్ ఇంటర్వ్యూ అనంతరం అతడి పేరును ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వ్యాఖ్యాత, టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ ఆగమనం.. జట్టులో సీనియర్ ఆటగాళ్లకు హెచ్చరికలాంటిదని పేర్కొన్నాడు. "గంభీర్ వర్చువల్ ఇంటర్వ్యూను నేను విన్నాను. ఈ రేసులో అతడు ముందున్నాడు. కోచ్‌గా అతడి పదవీకాలం ఎంతో ఆసక్తికరంగా ఉంటుందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే జట్టులో ఎంతో మార్పు తీసుకురావాల్సి ఉంటుంది. అయితే.. అది అంత సులభం కాదు.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, షమీ, రవీంద్ర జడేజా, అశ్విన్‌లాంటి 30 ఏళ్లకు పైబడిన ఆటగాళ్లు టీమ్‌లో ఉన్నారు" అని చోప్రా తన యూట్యూబ్ ఛానల్‌లో అభిప్రాయపడ్డాడు. 'కోచ్‌గా నియమితులైతే గంభీర్ కాంట్రాక్ట్ 2027 వన్డే ప్రపంచకప్ వరకూ కొనసాగే అవకాశం ఉంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2027లోనే ఉంది. 2026లో టీ20 ప్రపంచకప్ ఉంది. ఇందు కోసం జట్టును సిద్ధం చేయాలి. అప్పటికి ఇప్పుడున్న స్టార్ ఆటగాళ్ల వయసు 40కి దగ్గర్లోకి చేరుతుంది. భవిష్యత్ రోడ్‌మ్యాప్ కోసం పెద్ద నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది" అని చోప్రా పేర్కొన్నాడు. 'జట్టులో మార్పులు తీసుకువస్తున్నప్పుడు ఆటగాళ్ల ప్రదర్శనలు తగ్గకుండా చూసుకోవడం ఎంతో ముఖ్యం. ఆటగాళ్లతో సరిగ్గా కమ్యూనికేట్ చేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఏ ఆటగాళ్లను ఉంచుకుంటారు.. ఎవరిని పంపిస్తారనే విషయంలో వారికి సరైన కారణాలు వివరించాలి" అని ఆకాశ్ చోప్రా తెలిపాడు.

# భారత 'బాహుబలి'కి బంగారు పతకం!

బల్లెం విసురుడులో భారత బాహుబలి నీరజ్ చోప్రా బంగారు పతకం సాధించాడు. పైసా వసూల్ అనుకొనేలా రాణించాడు. జావలిన్ త్రో ( బల్లెంవిసురుడు)లో భారత బాహుబలి నీరజ్ చోప్రా..త్వరలో ప్రారంభంకానున్న పారిస్ ఒలింపిక్స్ కు సన్నాహాలను జోరుగా మొదలుపెట్టాడు. ఇప్పటికే ఒలింపిక్స్, ప్రపంచ పోటీలలో బంగారు పతకాలు సాధించిన నీరజ్ వరుసగా రెండో ఒలింపిక్స్ స్వర్ణానికి గురిపెట్టాడు.



### నీరజ్ పైసా వసూల్.....

పారిస్ వేదికగా జులై 26 నుంచి ఆగస్టు 11 వరకూ జరిగే 2024 ఒలింపిక్స్ లో నీరజ్ చోప్రా ఖచ్చితంగా బంగారు పతకం సాధించే అవకాశం ఉండడంతో..భారత క్రీడామంత్రిత్వశాఖ పూర్తిస్థాయిలో అండగా నిలిచింది. విదేశాలలో నీరజ్ శిక్షణ కోసం ఇప్పటికే 48 లక్షల రూపాయలకు పైగా వ్యయం చేసింది. అయితే..నీరజ్ మాత్రం తనపైన భారత ప్రభుత్వం పెడుతున్న ప్రతిరూపాయికి న్యాయం చేసేలా రాణిస్తూ..పైసా వసూల్ అనుకొనేలా చేశాడు. ఒలింపిక్స్ ప్రారంభానికి ముందు రెండు ప్రధాన టోర్నీలలో ఒకటైన పావోనూర్మీ గేమ్స్..పురుషుల జావలిన్ త్రోలో నీరజ్ అలవోకగా బంగారు పతకం సాధించాడు.

### 85.97 మీటర్ల రికార్డుతో స్వర్ణం...

అంతర్జాతీయ అథ్లెటిక్స్ లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే పావో నూర్మీ గేమ్స్ ను ఫిన్లాండ్ లోని తురుకు వేదికగా ప్రతి ఏడాది నిర్వహిస్తూ ఉంటారు. ప్రస్తుత 2024 పావో నూర్మీ గేమ్స్ లో సైతం..పురుషుల జావలిన్ త్రో విభాగంలో పలువురు ప్రముఖ అథ్లెట్లు పాల్గొన్నారు. అయితే..నీరజ్ చోప్రా 85.97 మీటర్ల రికార్డుతో అగ్రస్థానంలో నిలవడం ద్వారా స్వర్ణవిజేతగా నిలిచాడు. 90 మీటర్ల లక్ష్యాన్ని మాత్రం చేరుకోడంలో విఫలమయ్యాడు. మొత్తం ఆరు త్రోలలో నీరజ్ 83.62 మీటర్లు, 83.45 మీటర్ల దూరం బల్లెం విసిరిన నీరజ్ తన 5వ ప్రయత్నంలో 85.97మీటర్ల లక్ష్యాన్ని సాధించడం ద్వారా విజేతగా నిలిచాడు. తన ఐదవ త్రోలో ఫౌల్ చేసిన నీరజ్ తీవ్రనిరాశకు గురయ్యాడు. ఇదే విభాగంలో పోటీకి దిగిన ప్రపంచ మాజీ చాంపియన్ యాండర్సన్ పీటర్స్ 82. 58 మీటర్ల రికార్డుతో నాలుగోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నీరజ్ తో తలపడిన ఇతర అథ్లెట్లలో కీరానెన్ 84.19, హిలాండర్ 82. 96, పీటర్స్ 82.58, మార్ డారే 82.19, వాల్కాట్ 81.93, డెనింగ్ 79. 84, ఎటెలాటాలో 77.69మీటర్ల రికార్డు మాత్రమే నమోదు చేయగలిగారు. నీరజ్ చోప్రా స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయినా స్వర్ణ విజేతగా నిలవడం విశేషం.

### విదేశాలలో 176 రోజులపాటు శిక్షణ..

ఒలింపిక్స్ లో వరుసగా రెండోసారి బంగారు పతకం సాధించాలన్న లక్ష్యంతో..యూరోప్ వాతావరణానికి అలవాటు పడటానికి వీలుగా నీరజ్ చోప్రా 176 రోజులపాటు విదేశీ గడ్డపైనే తన శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించాడు. గత ఒలింపిక్స్ లో స్వర్ణ విజేత నీరజ్ చోప్రా కోసం 'టాప్స్ ' పథకంలో భాగంగా భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ 48 లక్షల 76వేల రూపాయలు ఖర్చు చేసింది. పారిస్ ఒలింపిక్స్ సన్నాహాలలో భాగంగా 176 రోజులపాటు దక్షిణాఫ్రికా, ఫిన్ లాండ్, జర్మనీ, టర్కీ దేశాలలో నీరజ్ శిక్షణ పొందాడు. 2023 డిసెంబర్ నుంచి 2024 మే వరకూ కేవలం నీరజ్ కోసమే భారత ప్రభుత్వం భారీగా ఖర్చు చేసింది. నీరజ్ సైతం తనపైన ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతిరూపాయికి న్యాయం చేసేలా సాధన చేస్తూ..ఒలింపిక్స్ కు సిద్ధమయ్యాడు.

### డైమండ్ లీగ్ వైపు నీరజ్ చూపు...

పారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి ముందు జరిగే చివరి అంతర్జాతీయ టోర్నీడైమండ్ లీగ్ పారిస్ వేదికగానే జరుగనుంది. డైమండ్ లీగ్ లో సైతం బంగారు పతకం సాధించడమే లక్ష్యంగా నీరజ్ తన సాధన కొనసాగిస్తున్నాడు. డైమండ్ లీగ్ లో సైతం బంగారు పతకం గెలుచుకోడం ద్వారా..పారిస్ ఒలింపిక్స్ రేస్ లో అడుగుపెట్టాలని నీరజ్ నిర్ణయించాడు. 2024 ఒలింపిక్స్ లో భారత్ ఖచ్చితంగా సాధించే పతకం ఏదైనా ఉంటే..అది నీరజ్ చోప్రా సాధించే బంగారు పతకమే అనడంలో ఆశ్చర్యంలేదు.

## దక్షిణాఫ్రికా మహిళలపై నాలుగు పరుగుల తేడాతో గెలుపు- వన్డే సిరీస్ 2-0తో కైవసం

# మంధాన, కౌర్ సెంచరీలు




బెంగళూరు: భారత్, దక్షిణాఫ్రికా మహిళల మధ్య జరిగిన రెండో వన్డేలో టీమిండియా మహిళలు చివరి బంతికి గెలిచి ఊపిరి పీల్చుకున్నారు. చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్లో హర్మన్‌ప్రీత్ సేన నాలుగు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలిచింది. తొలిగా బ్యాటింగ్కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 325పరుగుల భారీస్కోర్ను నమోదు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన(136), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(103నాటౌట్) సెంచరీలతో రాణించారు. అనంతరం దక్షిణాఫ్రికా మహిళలు నిర్ణీత 50 ఓవర్లు పూర్తయ్యే సరికి 6వికెట్లు కోల్పోయి 321పరుగులు మాత్రమే చేశారు. ఓపెనర్ వోల్వోడార్ట్(135నాటౌట్), కాప్(114) భారీ శతకాలతో రాణించారు. వీరిద్దరూ క్రీజ్లో ఉన్నంతసేపు దక్షిణాఫ్రికా జట్టు విజయం వైపు దూసుకెళ్లగా.. కాఫ్ ఔటవ్వడంతో జట్టు ఫలితంపై ప్రభావం చూపింది.

### సుడిగాలి శతకంతో విరుచుకుపడిన హర్మన్

ఈ మ్యాచ్లో వైస్ కెప్టెన్ మంధన మెరుపు శతకంతో విరుచుకుపడితే.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సుడిగాలి సెంచరీతో (103నాటౌట్‌బీ 88బంతుల్లో, 9ఫోర్లు, 3సిక్సర్లు) అలరించింది. 49వ ఓవర్ 2వ బంతి ఎదుర్కొనే సమయానికి 85 బంతుల్లో 88 పరుగులు చేసిన హర్మన్ ఆ తర్వాత మూడు బంతులను వరుసగా 4, 6, 4 బాది సెంచరీ పూర్తి చేసుకుంది. వన్డేల్లో హర్మన్కు ఇది 6వ సెంచరీ. టీమిండియా తరపున అత్యధిక వన్డే సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో హర్మన్ మూడో స్థానంలో నిలిచింది. ఇదే మ్యాచ్లో సెంచరీ చేసిన మంధన భారత్ తరపున అత్యధిక వన్డే సెంచరీలు చేసిన మిథాలీ రాజ్ రికార్డును(7) సమం చేసింది. కెప్టెన్, వైస్ కెప్టెన్లు ఇద్దరూ సెంచరీలతో కదం తొక్కడంతో భారత్ భారీ స్కోర్ చేసింది. షఫాలీ వర్మ (20), హేమలత (24), రిచా ఘోష్ (25నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లు మాబేకు రెండు వికెట్లు దక్కాయి. భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు ఛేదనను ధాటిగానే ప్రారంభించింది. ఓపెనర్ బ్రిట్(5) నిరాశపరిచినా.. మరో ఓపెనర్ వోల్వోడార్ట్(135నాటౌట్) చివరి బంతి వరకు క్రీజ్లో నిలిచి టీమిండియా బౌలర్లకు చెమటలు పట్టించింది. దక్షిణాఫ్రికా జట్టు ఓ దశలో 67పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో వోల్వోడార్ట్, కాప్(114) సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరూ 4వ వికెట్కు ఏకంగా 184పరుగులు జతచేసి గెలుపు తీరాలకు చేర్చారు. చివరి ఓవర్లో 11 పరుగులు దక్షిణాఫ్రికా చేయాల్సి రాగా.. పూజ వస్త్రాకర్ వేసిన తొలి రెండు బంతులకు 5పరుగులు రాబట్టి 4 బంతుల్లో 6పరుగులకు సమీకరణలు మారాయి. ఆ దశలో పూజ వరుసగా 2 బంతుల్లో ఇద్దరు బ్యాటర్లు ఔట్చేసి విజయాన్ని భారత్వైపు తిప్పింది. చివరి బంతికి 5పరుగులు చేయాల్సి రాగా.. ఆ బంతిని పూజ డాట్బాల్గా వేయడంతో భారత్కు విజయం దక్కింది. ఈ గెలుపుతో భారత్ మూడు వన్డేల సిరీస్ను మరో వన్డే మిగిలి ఉండగానే 2-0తో చేజిక్కించుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్మన్‌ప్రీత్ కౌర్కు లభించింది.

### స్కోర్బోర్డు..

ఇండియా మహిళల ఇన్నింగ్స్: మంధాన (సి)తాంజ్మిన్ బ్రిట్స్ (బి)మాబే 136, షెఫాలీ వర్మ (సి)క్లాస్ (బి)మాబే 20, హేమలత (సి)బాట్చ్ (బి)క్లాస్ 24, హర్మన్‌ప్రీత్ కౌర్ (నాటౌట్) 103, రీచా ఘోష్ (నాటౌట్) 25, అదనం 17. (50 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 325పరుగులు.

వికెట్ల పతనం: 1/28, 2/100, 3/271

బౌలింగ్: కాకా 10-2-51-0, క్లాస్ 10-0-67-1, క్లార్క్ 8-1-50-0, మాబే 10-0-51-2, షాంగాసే 6-0-57-0, బాట్చ్ 1-0-10-0, లూస్ 5-0-36-0

దక్షిణాఫ్రికా మహిళల ఇన్నింగ్స్: వోల్వోడార్ట్ (నాటౌట్) 135, బ్రిట్స్ (బి)అరుంధతి రెడ్డి 5, బాట్చ్ (సి)రోడ్రిగ్స్ (బి)దీప్తి 18, లూస్ (సి)రీచా (బి)మంధాన 12, కాప్ (సి)పూజ (బి)దీప్తి 114, క్లార్క్ (సి)అరుంధతి రెడ్డి (బి)పూజ 28, షాంగేస్ (సి)హర్మన్‌ప్రీత్ (బి)పూజ 0, రిడైర్ (నాటౌట్) 0, అదనం 9. (50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 321పరుగులు.

వికెట్ల పతనం: 1/14, 2/54, 3/67, 4/251, 5/320, 6/320

బౌలింగ్: పూజ వస్త్రాకర్ 7-0-54-2, అరుంధతి రెడ్డి 8-0-62-1, దీప్తి శర్మ 10-1-56-2, రాధా యాదవ్ 10-0-52-0, స్మృతి మంధాన 2-0-13-1, శోభన 9-0-53-0, షెఫాలీ వర్మ 4-0-26-0

# టీమిండియా జింబాబ్వే టూర్. సరికొత్త ప్రణాళికలు

టీ20 ప్రపంచకప్ 2024 ముగిసిన వెంటనే టీమిండియా జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. జూలై 6 నుంచి 14 వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో టీమిండియా ఆతిథ్య జింబాబ్వేతో 5 టీ20ల సిరీస్ ఆడనుంది. అయితే ఈ పర్యటనకు టీ20 ప్రపంచకప్ ఆడే సీనియర్ ఆటగాళ్లంతా దూరం కానున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లకు ఈ పర్యటన నుంచి విశ్రాంతి కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో కుర్రాళ్లకు అవకాశం దక్కనుంది.




### ఐపీఎల్ స్టార్లకు పిలుపు..

ముఖ్యంగా ఐపీఎల్‌లో సత్తా చాటిన ఆటగాళ్లతో కూడిన యువ జట్టును జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేయాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన నితీష్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, హర్షిత్ రాణా, విజయ్‌కుమార్ వైశాఖ్, యశ్ దయాల్‌లకు టీమిండియా పిలుపు వచ్చినట్లు సమాచారం. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)కు రావాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ కుర్రాళ్లతో పాటు కాస్త సీనియర్ ఆటగాళ్లు అయిన శుభ్‌మన్ గిల్, సంజూ శాంసన్, యుజ్వేంద్ర చాహల్, రింకూ సింగ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్‌లకు కూడా జింబాబ్వే పర్యటనకు వెళ్లే భారత జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది.

### గంభీర్ పర్యవేక్షణలో..

కొత్త కోచ్ పర్యవేక్షణలో టీమిండియా ఈ పర్యటనకు వెళ్లనుంది. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవి కాలం టీ20 ప్రపంచకప్ 2024తో ముగియన్న విషయం తెలిసిందే. ఇప్పటికే కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను చేపట్టిన బీసీసీఐ.. టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్‌ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ గంభీర్ కొత్త కోచ్‌గా ఎంపికైనా.. జింబాబ్వే పర్యటనతోనే బాధ్యతలు తీసుకుంటాడా? లేక ఎన్‌సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తాడా? అని తేలాల్సి ఉంది.

### వచ్చే వారమే జట్టు ప్రకటన..

జింబాబ్వే పర్యటనకు వెళ్లే 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును వచ్చే వారం ప్రకటించే అవకాశం ఉందని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. 'వచ్చేవారం జింబాబ్వే పర్యటనకు వెళ్లే జట్టును ప్రకటించనున్నారు. అయితే ఆటగాళ్ల ఎంపిక గురించి చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కొత్త కోచ్‌తో మాట్లాడిన విషయం మాత్రం తెలియదు. కొత్త కోచ్ ఎంపిక ఆలస్యమైతే వచ్చే వారమే భారత జట్టును ప్రకటిస్తారు.'అని సదరు అధికారి వెల్లడించాడు.

### కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్..

ఈ పర్యటనకు సీనియర్ ఆటగాళ్లు దూరంగా ఉండనున్న నేపథ్యంలో రుతురాజ్ గైక్వాడ్ సారథ్య బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఏషియన్ గేమ్స్‌లో టీమిండియా ద్వితీయ శ్రేణి జట్టుకు అతనే సారథ్యం వహించాడు. శుభ్‌మన్ గిల్, సంజూ శాంసన్ జట్టులో ఉంటే మాత్రం ఈ ఇద్దరిలో ఒకరు సారథ్య బాధ్యతలు చేపట్టవచ్చు. ఈ పర్యటనలో తొలి టీ20 జూలై6న, రెండో టీ20 జూలై 7న, మూడో టీ20 జూలై 10న, నాలుగో టీ20 జూలై 13న, ఐదో టీ20 జూలై 14న జరగనుంది.

### జింబాబ్వే పర్యటనకు భారత జట్టు(అంచనా)

రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, యశ్ దయాల్, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్, మయాంక్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, రవిబిష్ణోయ్, రియాన్ పరాగ్, రజత్ పటీదార్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్. శ్రేయస్ అయ్యర్

